ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



# ప్రభాతవార్త

సోమవారం 1, జనవరి 2024 16 పేజీలు


## ప్రతి ఒక్కరి జీవితంలో కొత్త సంవత్సరం సరికొత్తగా ఉండాలి

నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన మంత్రులు







16వ పేజీలో...



# సరికొత్త.. 2024 ఆశలతో..

## నూతన సంవత్సరంలోకి అడుగు

- వెల్ కం టూ 2024..
- గుడ్ బై 2023
- స్వీట్లు, కేక్‌లకు భారీ గిరాకీ
- రాత్రంతా సందడి చేసిన యువత
- ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉత్సాహంగా నూతన సంవత్సర వేడుకలు

**ఖమ్మం, ప్రభాతవార్త :** కొత్త సంవత్సరం వేళ యువత కొత్త లక్ష్యాల వైపు అడుగులు ప్రారంభించారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 2023కి వీడ్కోలు పలుకుతూ 2024కి ప్రజలు సరికొత్త ఆశలతో ఘన స్వాగతం పలికారు. ఆదివారం అర్ధరాత్రి వరకు యువత ఆడిపాడుతూ సరిగ్గా 12గంటలు దాటగానే ఒకరికి ఒకరు కొత్త సంవత్సరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మహిళలు తమ ఇళ్ల ముందు వేసిన రంగవల్లులు ఆకట్టుకున్నాయి. పట్టణ ప్రాంతాల్లో వైన్ షాపులు, బార్‌లు, రెస్టారెంట్‌లు కిక్కిరిసిపోయాయి. పలు చోట్ల డీజేలు సైతం ఏర్పాటు చేసి చిన్నా పెద్ద తేడా లేకుండా చిందేశారు.

వివరాలు లోపలి పేజీల్లో...

## ఆనాటి వైభవం మళ్ళీ వచ్చేనా ..?

2 లో..



### కొలిక్కిరాని బీఎస్సీ నర్సింగ్ మేనేజ్‌మెంట్ కేటగిరి

# సీట్ల భర్తీ

## సందిగ్ధంలో నర్సింగ్ విద్యార్థుల భవితవ్యం

- -నీట్ అర్హత నిబంధనను తొలగించాలని అభ్యర్థన
- -కన్వీనర్, మేనేజ్‌మెంట్ కేటగిరిలకు ఒకే రకమైన నిబంధనలు వర్తింపజేయాలని విన్నపం
- -కేఎన్ఆర్ యూనివర్సిటీ నిర్ణయంపై ఆధారపడ్డ విద్యార్థుల భవిష్యత్తు
- -ఐఎన్‌సీ నిబంధనలు పాటిస్తే సమస్య పరిష్కారం

16 లో..




# ఆనాటి వైభవం మళ్ళీ వచ్చేనా ..?

-చారిత్ర ఆనవాళ్ళు కోల్పోతున్న కెయిన్ పేట మిషన్ కాంపౌండ్

-ఎందరో దళిత విద్యార్థులకు భవిష్యత్తు కల్పించిన సీఎస్ఐ మిషన్ కాంపౌండ్

-అన్యాక్రాంతం అవుతున్న మిషన్ కాంపౌండ్ భూములు

-పూర్వ వైభవం తీసుకు రావాలంటున్న దళిత కుటుంబాలు







**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :** గత 100 సంవత్సరాల క్రితం ఎంతో వైభవం సంతరించుకుని నేడు ఆనాడు చరిత్ర ఆనవాళ్ల కోల్పోతున్న కెయిన్‌పేట సీఎస్ఐ చర్చి మిషన్ కాంపౌండ్‌పై అనేక దళిత కుటుంబాలు ఆవేదన చెందుతున్నాయి. ఆనాటి బ్రిటిష్ కాలంలో 1902వ సంవత్సరంలో జాన్ కెయిన్ దొర కెయిన్ పేటలోని మిషన్ కాంపౌండ్ నందు సీఎస్ఐ చర్చిని నిర్మించారు. ఆనాడు సీఎంఎస్ మిషన్ కాంపౌండ్‌గా ఉన్న చర్చి కాంపౌండ్ కాలక్రమేణా సీఎస్ఐ చర్చిగా మారింది. ఆనాడు బ్రిటిష్‌కాలంలో నిర్మించిన ఆ కాంపౌండ్ నందు 1930వ సంవత్సరంలో పేద దళిత విద్యార్థుల కోసం బోర్డింగ్ హాస్టల్‌ను నిర్మించి ఎంతో మంది పేద విద్యార్థులకు ఆశ్రయాన్ని కల్పించింది. విద్యాబుద్ధులతో పాటు వసతి సౌకర్యం కల్పించిన బోర్డింగ్ హాస్టల్‌లో చదువుకున్న విద్యార్థులు ఎంతో మంది ఉన్నత శిఖరాలను అధిరోహించారు. గతంలో క్రిష్టమస్, నూతన సంవత్సర వేడుకలను కులమతాలకు అతీతంగా వైభవంగా నిర్వహించే వారు. ఆ వేడుకల్లో చుట్టుపక్కల గ్రామాలకు చెందిన అనేకమంది ప్రజలు పాల్గొని ఆనందించేవారు. ఆనాడు ఎంతో మంది విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకుని పేదరికంలో ఉన్న తమ కుటుంబాల్లో వెలుగులు నింపిన పరిస్థితులు ఉండేవి. కానీ కాలక్రమేణా మిషన్‌కాంపౌండ్ గత ఆనవాళ్ళను వైభవాన్ని కోల్పోయింది. ఆనాడు బ్రిటిష్ పాలకులు దుమ్ముగూడెం పరిసర ప్రాంతాలను తమ హెడ్ క్వార్టర్‌లుగా ఏర్పాటు చేసుకుని దుమ్ముగూడెం వద్ద గోదావరి నదిపై ఆనకట్టను సైతం నిర్మించారు. దుమ్ముగూడెం గ్రామంలో మొట్టమొదటిసారిగా సీఎస్ఐ పాఠశాలను బ్రిటిష్ పాలకులు ప్రారంభించారు. ఆ పాఠశాల జాన్‌కెయిన్ దొర ఆధ్వర్యంలోనే నిర్మాణం జరిగింది. ఆనాడు జాన్ కెయిన్‌దొరతో పాటు దుమ్ముగూడెం ఆనకట్ట నిర్మాణానికి ప్రధాన పాత్ర పోషించిన కాటన్‌దొర సైతం ఈ ప్రాంతం అభివృద్ధికి ఎంతో కృషి చేశాడు. జాన్‌కెయిన్‌దొర భార్య పేరు సారా కెయిన్ దొర. 70 సంవత్సరాల వయస్సులో 1917వ సంవత్సరంలో జాన్‌కెయిన్‌దొర మరణించాడు. తదనంతరం బ్రిటిష్ పాలకులు 1930లో మిషన్ కాంపౌండ్ వద్ద దళిత విద్యార్థుల అభివృద్ధి కోసం బోర్డింగ్ హాస్టల్‌ను నిర్మించారు. ఆనాడు ఆంధ్రలో ఉన్న ఈ ప్రాంతంలో ఇదే మొదటి బోర్డింగ్ హాస్టల్, మొదటి సీఎస్ఐ పాఠశాల నిర్మాణం అవ్వడం విశేషం. ఇంత చారిత్రాత్మక వైభవం ఉన్న సీఎస్ఐ మిషన్ కాంపౌండ్‌లో పూర్వ వైభవాన్ని కోల్పోయి నేడు అట్టి భూములు అన్యాక్రాంతం అవుతున్నాయి.

### -బోర్డింగ్ హాస్టల్‌ను తిరిగి ప్రారంభించాలి

కెయిన్ పేట వద్ద సీఎస్ఐ చర్చి మిషన్ కాంపౌండ్‌లో గతంలో ఉన్న బోర్డింగ్‌ను తిరిగి పునఃప్రారంభించాలని, అనేక దళిత కుటుంబాలు సీఎస్ఐ డోర్నకల్ బిషప్ విజ్ఞప్తి చేస్తున్నారు. ఎంతో మంది దళిత కుటుంబాల విద్యార్థులను ఆదుకున్న మిషన్ కాంపౌండ్ పూర్వ వైభవాన్ని సంతరించుకునేలా చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

### -కులమతాలకు అతీతంగా క్రిష్టమస్, నూతన సంవత్సర వేడుకలు

గత కొన్ని సంవత్సరాల క్రితం సీఎస్ఐ మిషన్ కాంపౌండ్‌లో క్రిష్టమస్ పండుగ వచ్చిందంటే కులమతాలకు అతీతంగా అనేకమంది ప్రజలు మిషన్ కాంపౌండ్ వద్దకు చేరుకుని ఆట పాటలతో గడిపేవారు. నిర్వహకులు కూడా విద్యార్థులకు, పేదలకు అనేక ఆటల పోటీలను నిర్వహించి బహుమతుల ప్రధానం కూడా చేసేవారు. అనేకమంది చిరువ్యాపారస్తులు క్రిష్టమస్ పండుగ నుండి జనవరి 1వ తేదీ నూతన సంవత్సరం వరకు అనేక తినుబండారాలను అమ్ముకుంటూ జీవించేవారు. ఆనాటి జ్ఞాపకాలను నేటి పెద్దలు అప్పుడప్పుడు నెమరవేసుకుంటూ గత వైభవం ఎప్పుడు సంతరించుకుంటుందా అని చర్చించుకుంటుంటారు. ఏది ఏమైనా దుమ్ముగూడెం మండల ప్రాంతంలోని అనేక మంది దళిత కుటుంబాలకు వెలుగులు నిచ్చిన సీఎస్ఐ కాంపౌండ్ మిషన్‌లో విద్యార్థుల కోసం బోర్డింగ్ హాస్టల్‌ను నిర్మించి క్రిష్టమస్, నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించుకునేలా సీఎస్ఐ ప్రతినిధులు చర్యలు చేపట్టాలని కోరుకుంటున్నారు.

## నకిరేకల్ నియోకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే వీరేశం శుభాకాంక్షలు

***నకిరేకల్, డిసెంబర్ 31, ప్రభాతవార్త***

రాష్ట్ర ప్రజలకు, ముఖ్యంగా నకిరేకల్ నియోజకవర్గం ప్రజలకు ముందస్తుగా ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం తెలిపారు. ఈమేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేస్తూ కొత్త ఏడాదిలో సరికొత్త ఆలోచనలు, ఆశయాలు, లక్ష్యాలతో ముందుకు సాగాలని సూచించారు. 2023 గడీల పాలన అంతం చేసి ప్రజా పాలనకు ప్రజలకు పట్టం కట్టారని గుర్తు చేశారు. ఈ2024సంవత్సరంలో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో పురోభివృద్ధి సాధించి ఆదర్శంగా నిలుపుతాం అన్నారు.. గత ఏడాది అంతా సుఖ సంతోషాలతో



గడిచినట్లే....ఈ ఏడాది మీ కుటుంబాలు సుఖ శాంతులతో విలసిల్లాలని కోరుతున్నా. నకిరేకల్ నియోజకవర్గ ప్రజలు నామీద పెట్టిన నమ్మకాన్ని, విశ్వాసాన్ని తప్పకుండా ఒమ్ము చేయకుండా నియోజవర్గ అభివృద్ధికే కృషి చేస్తాను అన్ని తెలిపారు. ముఖ్యంగా విద్యార్థులు, యువత నూతన లక్ష్యాలు పెట్టుకోండి.

ఆలక్ష్యాలను అందుకునేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకోండి. వచ్చే ఏడాది నాటికి వాటిని మీరు చేరుకునేలా కష్టపడండి. 2023వ సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ... 2?0?2?4?లోకి అడుగూ ఎడుతున్న రాష్ట్ర ప్రజలకు శుభం కలగాలని కోరుతూ...అందరికీ ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు వేముల వీరేశం.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన కౌన్సిలర్ ఈర్ల రామకృష్ణ

***నాగార్జునసాగర్, డిసెంబర్ 31, ప్రభాతవార్త:***



నందికొండ పట్టణ ప్రజలకు 9వ వార్డు కౌన్సిలర్ ఈర్ల రామకృష్ణ నూతనసంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి ఆధ్వర్యంలో నాగార్జునసాగర్ మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. అనంతరం ఆలయంలో స్వామి వారికి ప్రత్యేకపూజలు నిర్వహించి నందికొండ పట్టణ ప్రజలకు సుఖశాంతులతో వర్ధిల్లాలని కోరారు.

## నందికొండ మున్సిపాలిటీ కమీషనర్ బదిలీ

***నాగార్జునసాగర్, డిసెంబర్ 31, ప్రభాతవార్త:***



నందికొండ మున్సిపాలిటీ కమీషనర్ ప్రభాకర్‌రెడ్డి బదిలీపై జిహెచ్‌ఎంసి హైదరాబాద్‌కు బదిలీపై వెళ్ళారు. ఆయన స్థానంలో హాలియా మున్సిపాలిటీ కమీషనర్ వీరారెడ్డి నందికొండ మున్సిపాలిటీకి ఇంచార్జీ కమీషనర్‌గా కొనసాగనున్నారు. నందికొండ మున్సిపాలిటీకి కొంతకాలంగా పనిచేసే అవకాశం లభించడం నాకు సంతోషాన్ని కలిగించిందని అన్నారు.

## నిరుపేద కుటుంబానికి చేయూత

***కట్టంగూర్, డిసెంబర్ 31,ప్రభాతవార్త***



మండలకేంద్రానికి చెందిన పెద్ది రాములుగౌడ్ అనారోగ్యంతోపాటు ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతుండగా సమిష్టి సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో 25కెజిల బియ్యంతోపాటు 13 రకాల నిత్యావసర వస్తువులను అందజేశారు. ఈకార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు గోగు బాలసైదులు, పల్స సందీప్‌గౌడ్, యర్కల రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గుత్తా అమిత్ పుట్టిన రోజు వేడుకలు

**చిట్యాల, డిసెంబర్ 31,ప్రభాతవార్త:** తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా



సుఖేందర్‌రెడ్డి తనయుడు గుత్తా అమిత్‌రెడ్డి జన్మదిన వేడుకలను చిట్యాలలో ఘనంగా నిర్వహించారు. గుత్తా యువసేన జిల్లా అధ్యక్షులు వనమా వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ జడల ఆదిమల్లయ్య యాదవ్, కూరెళ్ళ లింగస్వామి, పొన్నం లక్ష్మయ్య, కల్లూరి మల్లారెడ్డి, మెండే సైదులు, కొలను వెంకటేశ్ గౌడ్, పోలేపల్లి సత్య నారాయణ, షీలా సత్యనారాయణ, పల్లపు బుద్ధుడు, రంగా వెంకటేశ్వర్లు, ఆవుల ఆనంద్, కోనేటి ఎల్లయ్య, ఉప్పల విజయ్, కెనాల్ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

### గుత్తా అమిత్ రెడ్డి జన్మదినం సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్ల పంపిణీ:

శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి తనయుడు, గుత్తా వెంకట్‌రెడ్డి మెమోరియల్ ట్రస్టు చైర్మన్ గుత్తా అమిత్‌రెడ్డి జన్మదినం సందర్భంగా చిట్యాలలోని ప్రభుత్వ ఆసుపత్రిలో తెలంగాణ మలిదశ ఉద్యమనేత టిఆర్ఎస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకుడు పల్లపు బుద్ధుడు ఆధ్వర్యంలో పండ్ల పంపిణీ కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి పోలగోని స్వామి గౌడ్, సీనియర్ నాయకులు రూపాని యాదయ్య, రూపాని భిక్షమయ్య, జన్నపాల శ్రీను, యువజన నాయకులు పాకాల దినేష్, మాజీ వార్డు సభ్యులు జన్నపాల గోపాల్ తదితరులు ఉన్నారు.

# మేనిఫెస్టోలో ప్రకటించిన పథకాలన్ని అమలు చేయాలి



**వైరా,డిసెంబర్31,ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన రైతులకు రూ.2లక్షల రుణమాఫీ, రైతు భరోసా, పలు సంక్షేమ పథకాలను వెంటనే అమలు చేయాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్‌రావు డిమాండ్ చేశారు. వైరా నియోజకవర్గ కేంద్రంలోని బోడేపూడి భవనంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా విస్తృతస్థాయి సదస్సు నిర్వహించారు. సదస్సులో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్‌రావు, జిల్లా అధ్యక్షులు మాదినేని రమేష్, జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోతినేని సుదర్శన్‌రావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల మేనిఫెస్టోలో రైతాంగానికి కాంగ్రేస్ ప్రభుత్వం ప్రకటించిన సంక్షేమ పథకాలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతు భరోసా రూ.15వేలు, రూ.2లక్షల రైతు రుణమాఫీ తుఫాన్ వలన నష్టపోయిన పంటలకు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అమరావతి గ్రీన్‌ఫీల్డ్‌లో భూములు కోల్పోయిన వారికి బహిరంగ మార్కెట్‌లో ప్రకారం పరిహారం ఇప్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రైతాంగ సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని కోరారు. ఇటీవల కురిసిన తుఫాన్ వలన రైతులు పండించిన పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని, రైతులకు పంట నష్టపరిహారం వెంటనే ఇప్పించి రైతులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మాదినేని రమేష్, జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, రైతు సంఘం నాయకులు రాయల వెంకటేశ్వర్లు, వాసిరెడ్డి ప్రసాద్, చింతనిప్పు చలపతిరావు, మాజీ ఎంపిపి బొంతు సమత, రచ్చా నర్సింహారావు, శీలం పకీరమ్మ, షేక్ మీరా, గంగాధర్, వనమా సత్యనారాయణ, మల్లెంపాడు రామారావు, కిలారి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# ట్రస్మా వైరా డివిజన్ నూతన కమిటీ ఎన్నిక



**వైరా,డిసెంబర్31,ప్రభాతవార్త:** వైరా డివిజన్ ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాల, యాజమాన్యాల సంఘం(ట్రస్మా) నూతన కమిటీని ఎన్నుకున్నారు. ట్రస్మా వైరా డివిజన్ కమిటీ సర్వసభ్య సమావేశం వైరా ఠాగూర్ విద్యాలయంలో ఆదివారం జరిగింది. ఈ సమావేశానికి వైరా డివిజన్ పరిధిలోని చింతకాని, బోనకల్, వైరా, తల్లాడ, కొణిజర్ల, ఏన్కూరు మండలాల్లోని గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలల కరస్పాండెంట్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వైరా డివిజన్ ట్రస్మా నూతన కమిటీని ఎన్నుకున్నారు. డివిజన్ అధ్యక్షుడిగా నాగులవంచ ఆదర్శ విద్యాలయానికి చెందిన బోడేపూడి కిరణ్, కార్యదర్శిగా తనికెళ్ల మిలీనియం, పాఠశాల కరస్పాండెంట్ జోనబోయిన నర్సింహారావు, కోశాధికారి తల్లాడ యూనివర్శల్ విద్యాలయ కరస్పాండెంట్ టికె.ప్రసన్నన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరితో పాటు కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. ఈ సందర్భంగా నూత కమిటీని పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా జిల్లా అధ్యక్షులు కాంతారావు, జిల్లా కార్యదర్శి నాయుడు వెంకటేశ్వరరావు, జిల్లా కోశాధికారి నాసరయ్య, ఖమ్మం డివిజన్ అధ్యక్షులు మద్దీన్, వైరా డివిజన్‌కు చెందిన సంక్రాంతి రవికుమార్, కొణతం ఉమాశంకర్, షేక్ హుస్సేన్, కె.ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# వరి కోతలు ఆలస్యంతో మిల్లులకు చేరని ధాన్యం

**సన్న రకం ధాన్యంకు అధిక ధరలు**

**బయటి వ్యాపారులకు అమ్ముకుంటున్న రైతులు**

**సి.ఎం.ఆర్ రైస్ మిల్లర్లకు సరిపడా రాని ధాన్యం**



**ములుగు, డిసెంబర్ 31, ప్రభాతవార్త :** అకాల వర్షాలు కురిసిన కారణంగా ఈ ఖరీఫ్ సీజన్‌లో వరికోతలు ఆలస్యం కావడంతో రైస్ మిల్లులకు సిఎంఆర్ ధాన్యం ఇప్పుడే మిల్లులకు వస్తుంది. గత 20 రోజుల క్రితం అనుకోకుండా వర్షాలు కురువడంతో వరి పొలాలు తడిచిపోయి భూమి ఆరకపోవడంతో కోతలు ఆలస్యం అయ్యాయి. కోత మిషన్‌ల కొరత కారణంగా సైతం వరి కోతలు ఆలస్యంగా జరుగుతున్నాయి. ములుగు జిల్లాలోని ప్రధాన జలాశయాలైన రామప్ప, లక్నవరం చెరువుల కింద ఇప్పుడిప్పుడే వరి కోతలు ఊపందుకున్నాయి. కోసిన ధాన్యం ఆరబెట్టడంలో వాతావరణ పరిస్థితుల కారణంగా రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొనుగోలు చేయాలంటే నిబంధనల ప్రకారం ధాన్యం ఉండాల్సి ఉంది. దీనితో ధాన్యం కొనుగోలు సెంటర్‌ల నుండి రైస్ మిల్లులకు వరి ధాన్యం రావడం ఆలస్యమవుతుంది. ఖరీఫ్ సీజన్‌లో సన్న రకం వరి వంగడాలను రైతులు అధిక మొత్తంలో సాగు చేస్తారు. వరి ధాన్యం దిగుబడి తక్కువగా ఉన్నప్పటికీ అదృష్టవశాత్తు అధిక ధర క్వింటాలుకు రూ. 2300 నుండి రూ. 2500 ల వరకు పలుకుతుండటంతో సన్న రకం ధాన్యం ను రైతులు బయటి వ్యాపారులకు రైస్ కోసం అమ్ముతున్నారు. గత సీజన్‌తో పోలిస్తే ఈ సీజన్‌లో మిల్లర్లకు సరిపడేంత సిఎంఆర్ ధాన్యం రాకపోవచ్చునని మిల్లర్లు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. అకాల వర్షాలు, తెగుళ్ల బారిన పడటంతో సన్న రకం, దొడ్డు రకం ధాన్యం దిగుబడి గణనీయంగా పడిపోయింది. ఓ దశలో రైతులు కనీస పెట్టు బడులు రాకపోవచ్చునని ఆందోళన చెందుతున్నారు. కోట్లాది రూపాయలు పెట్టు బడులు పెట్టి రైస్ మిల్లులు ఏర్పాటు చేసుకొని మిల్లింగ్ చేస్తున్న క్రమంలో సిఎంఆర్ మిల్లింగ్‌కు సరిపడా ధాన్యం రాకపోవడంతో ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# తొలిమెట్టు ప్రోగ్రాంను పకడ్బందీగా అమలు చేయాలి

**ములుగు, డిసెంబర్ 31, ప్రభాతవార్త :** ప్రభుత్వ బడుల్లో చదువును అభ్యసించే విద్యార్థులకు ఉత్తమ విద్యను అందించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తొలిమెట్టు కార్యక్రమాన్ని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాఠశాలల్లో పకడ్బందీగా అమలు చేయాలని తొలిమెట్టు డిస్ట్రిక్ట్ రిసోర్స్ పర్సన్ చల్ల షర్మిల తెలిపారు. ములుగు జిల్లా కేంద్రంలో ఆమె ప్రభాతవార్తతో ఆదివారం మాట్లాడుతూ తొలిమెట్టు కార్యక్రమాన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థులను తెలుగు, ఇంగ్లీషు, గణితం పాఠ్యాంశాల్లో బలోపేతం చేసేందుకు ఈ కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టినట్లు ఆమె పేర్కొన్నారు. లెసన్ ప్లాన్, పాఠ్య పుస్తకం, వర్క్ బుక్ మూడింటిని అనుసంధానం చేస్తూ ఉపాధ్యాయుడు బోధన చేయాలని ఆమె సూచించారు. ఉపాధ్యాయుడు తరగతి గదిలో బోధన చేసే సమయంలో టిఎల్ఎం తయారు చేసుకొని దాని ఆధారంగా విద్యార్థులకు బోధన చేయాలని, అప్పుడే విద్యార్థులను ఆసక్తిగా పాఠం వింటారని, విజ్ఞానం పెంపొందించుకుంటారని ఆమె అన్నారు.

## నేరాలు-దారుణాలు

### ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య



**మణుగూరు క్రైమ్, ప్రభాతవార్త, డిసెంబర్ 31 :** సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో ప్రైవేట్ కంపెనీలో పని చేసే ఓ వ్యక్తి ఆదివారం ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మణుగూరు ఓసీలో ఓబీ పనులు నిర్వహించే మహాలక్ష్మి ఓబీ కంపెనీలో బీహార్‌కు చెందిన సునిల్‌దాస్(32)డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. ఆదివారం ఉదయం క్యాంపులో బాత్ రూంలో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. సమాచారం అందుకున్న మణుగూరు పోలీసులు మృతదేహాన్ని పరిశీలించి కేసు దర్యాపు చేస్తున్నారు. మృతదేహాన్ని మార్చురీకి తరలించినట్లు తెలిపారు.

### చోరీకి పాల్పడ్డ దొంగలు



**వైరా,డిసెంబర్31,ప్రభాతవార్త:** వైరా మున్సిపాలిటీ 9వ వార్డు లీలాసుందరయ్యనగర్‌లో దొంగలు చోరీకి పాల్పడ్డారు. వైరా పట్టణానికి చెందిన నల్లమోతు సత్యం అనే రియల్ ఎస్టేట్ వ్యాపారి రెండు నెలల క్రితం ఇంటికి తాళాలు వేసి కుటుంబ సభ్యులతో అమెరికా వెళ్లారు. ఇదే అదునుగా చూసిన దొంగలు గత అర్ధరాత్రి సమయంలో గడ్డపారతో ఇంటి ముందు తాళాలు పగులగొట్టి చోరీకి పాల్పడ్డారు. బెడ్‌రూమ్‌లో ఉన్న బీరువా తాళాలు సైతం పగులగొట్టి పలు వస్తువులను ఎత్తుకెళ్లారు. ఉదయం ఇంటి ప్రక్కన ఉన్న స్థానికులు ఇంటి తాళాలు పగులగొట్టిన విషయం తెలుసుకొని ఇంటి యజమానికి ఫోన్ ద్వారా తెలియజేశారు. వెంటనే పోలీసులకు ఫిరానయదు చేయడంతో సంఘటనా స్థలాన్ని ఎస్సై మేడా ప్రసాద్ పరిశీలించి కేసు నమోదు చేశారు.

### విద్యార్థులకీ పౌష్టికాహారం అందించాలి



**వెంకటాపురం(నూగూరు), ప్రభాతవార్త:** మండల పరిధిలో నిర్వహిస్తున్న అశ్రమ పాఠశాల్లో విద్యార్దులకి అహార వసథులు ఎలా అందుతున్నాయి అనే విషయాన్ని తెసుకునేందుకుగాను గోండ్వానా సంక్షేమ పరిషత్(జిఎస్‌పి) రాష్ట్ర అద్యక్షుడు పాయం సత్యనారయణ, రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి మండలంలో పర్యటించారు ఈసందర్భంగా చిరుతపల్లి వన్,లక్ష్మీనగరం పారశాల్లో విద్యార్దులను మెనూ అ డి గి తె లు సు కో ని విద్యార్దులతో కలిసి బోజనం చేశారు ఈసందర్భంగా వారు మాట్లాడుతూ షెడ్యూల్డ్ ఏరియాలో ఇప్పుడు ఇప్పుడే గిరిన విద్యార్దులు విద్యకు అలావాటు పడుతున్నారు అని ఐటిడిఏ ద్వారా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు విడుదల చేస్తున్నాయి అని దానిని సక్రమంగా వినియోగించకుండా వార్డెన్‌లు ఇష్టారాజ్యంగా వాడుతున్నారు అని విద్యార్దులకి మెనూ సక్రమంగా అందించడంలేదన్నారు అశ్రమపాఠ శాలల్లో విద్యార్దులకి పౌష్టికాహారం అందించ కపోతే సహించేది లేదని వార్డెన్‌లు నిబంధనల ప్రకారం అహారం అందించాలని వారు డిమాండ్ చేశారు లేదంటే విద్యార్దులు,వారి తల్లిదండ్రుల పక్షానా జిఎస్‌పి నిరంతరం పోరాటం చేస్తుంది అన్నారు.




## శ్రీరామ అక్షింతలు ఊరేగింపు

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



దుమ్ముగూడెం మండల పరిధిలోని డబ్ల్యూ.ఎల్.రేగుబల్లి గ్రామంలో శ్రీరామ అక్షింతలను ఆదివారం భక్తిశ్రద్ధలతో ఊరేగించారు. హిందూ సంఘం అధ్యక్షుడు జెట్టి వెంకటరాజు, ఆ గ్రామానికి చెందిన భజన బృందం ఆధ్వర్యంలో అయోధ్య నుండి వచ్చిన శ్రీరామ అక్షింతలను మేళతాళాల, నృత్యాల నడుమ ఊరేగించారు. స్థానిక దేవాలయంలో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు బర్ల నాగేశ్వరరావు, పిట్ట పూర్ణయ్య, జెట్టి విష్ణు, మోతుకూరి సిద్ధర్థ, శ్రీపాండవ కృష్ణభజన మండలి సభ్యులు, జక్క సావిత్రి, వన్నాల మౌనిక, జెట్టి రాణి, రాయపూడి సరోజిని, పుట్టి రావణ, పుట్టి రోజ, తారా, క్రిష్ణవేణి హేమలత, రోజా, విపుల భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## చోరీ చేసిన ఇనుము స్వాధీనం

### -పోలీసుల అదుపులో నిందితులు

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

దుమ్ముగూడెం మండలంలోని సున్నంబట్టి గ్రామానికి చెందిన కొందరు యువకులు దొంగతనంగా ఇనుమును చోరీ చేసి విక్రయిస్తుండగా దుమ్ముగూడెం పోలీసులు ఆదివారం పట్టుకున్నారు. సున్నంబట్టి (ప్రగళ్ళపల్లి) గ్రామసమీపంలోని గోదావరి నదిపై ప్రాజెక్టు నిర్మాణం కోసం ఉపయోగించే ఇనుప సామాన్లను దొంగలించి విక్రయిస్తుండగా పోలీసులు పట్టుకున్నారు. దీనిపై నిందితులను అదుపులోకి తీసుకుని దుమ్ముగూడెం పోలీసులు విచారిస్తున్నారు.

## పడిపూజ కార్యక్రమంలో పాల్గొన్న ఎంఎల్ఏ గండ్ర సత్తన్న

*భూపాలపల్లిరూరల్, డిసెంబర్31, ప్రభాతవార్త*

భూపాలపల్లి రూరల్ మండలం నాగారం గ్రామంలో ఆదివారం నిర్వహించిన అయ్యప్ప పడిపూజ కార్య క్రమంలో భూపాలపల్లి ఎంఎల్ఏ గండ్ర సత్తనారా యణరావు హాజరై పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహాపడిపూజలతో ఎంతగానో శుభాలు జరుగుతాయని, దైవ చింతనతో మానసిక ప్రశాంతత కలుగుతుందని అన్నారు. గ్రామంలో తలపెట్టిన ఆలయ నిర్మాణంకు తన వంతు సహకారం అందిస్తామని ఎంఎల్ఏ ప్రకటించారు.





## మనోహరంగా రామయ్య కళ్యాణం

*భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :*

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో ఆదివారం భద్రాద్రి రామయ్య కళ్యాణం మనోహరంగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా అర్చకస్వాములు పొడిచేటి రామభద్రాచార్యులు, విష్ణుచార్యులు భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.

# కోల్ మైన్స్‌లో సేఫ్టీ లేకుండా ఓబీ కంపెనీలు పనులు

### మణుగూరు ఏరియా పీకేఓసీ-2లో ప్రమాదం

### -దుర్గ కంపెనీ డ్రైవర్‌కు తీవ్ర గాయాలు

### -ఏఐటీయూసీ బ్రాంచి సెక్రటరీ వై.రాంగోపాల్



**మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 31**

కోల్ మైన్స్‌లో ఓబీ కంపెనీలు సేఫ్టీ లేకుండా పనులు నిర్వహిస్తున్నాయని మణుగూరు ఏరియా ఏఐటీయూసీ బ్రాంచి సెక్రటరీ వై.రాంగోపాల్ అన్నారు. ఆయన ఆదివారం మణుగూరు ఏరియా పీవీ కాలనీలోని ఏఐటీయూసీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ఇటీవల ఏరియాలోని పీకేఓసీ-2 గనిలో దుర్గా ఓబీ కంపెనీకి చెందిన సానియా 132 వాహనం ప్రమాదానికి గురైందని ఈ ప్రమాదంలో డ్రైవర్‌కు తీవ్ర గాయాలయ్యాయన్నారు. ప్రమాదంలో వాహనం పూర్తిగా డ్యామేజీ అయిందన్నారు. ప్రమాద విషయం బయటకు రానివ్వకుండా దుర్గా కంపెనీ నిర్వహకులు సింగరేణి అధికారులు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వ్యక్తి సింగరేణి ఆసుపత్రికి కాకుండా ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారన్నారు. ఇది సరైన పద్దతి కాదని ప్రమాదానికి సంబంధించిన విషయాలు బయటకు రాకుండా చేసే ప్రయత్నాలు మానుకోవాలని, ఇష్టాను సారంగా దుర్గా కంపెనీతో పాటు ఇతర ఓబీ కంపెనీలు సెఫ్టీ లేకుండా పనులు చేయిస్తున్నారని అన్నారు. ప్రమాదంలో గాయ పడిన వ్యక్తులను వెంటనే సింగరేణి ఆసుపత్రికి తరలించి ట్రీట్‌మెంట్ జరిపిం చాలని, అక్కడి నుండి మెరుగైన వైద్యం కోసం ఇతర ఆసుపత్రులకు తరలించాల్సి ఉంటుం దన్నారు. ఏరియాలో ఓబీ కంపెనీలో వేహికిల్ కండిషన్ ఫిట్‌గా లేవని మేనేజ్‌మెంట్ ఏమాౖ తం పట్టించుకోవడం లేదన్నారు. ఈ సంఘ టనపై విచారణ జరిపి బాధ్యులపై వెంటనే చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో తమ యూనియన్ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందో ళనలు నిర్వహిస్తామని ఆయన డిమాండ్ చేశారు.

## ఇకనైనా ఆలయంపై రాజకీయం చేయకండి

*భూపాలపల్లి, డిసెంబర్31, ప్రభాతవార్త*

ఆలయంపై రాజకీయం చేసిన నాయకులకు కోర్టు తీర్పు చెంపపెట్టుగా తీర్పు ఇచ్చిందని భూపాలపల్లి మాజీ ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. భూపాలపల్లి మంజూర్‌నగర్ శ్రీ వెంకటేశ్వరాస్వామి ఆలయం వద్ద ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ లోక కళ్యాణం కోసం నిర్మించిన ఆలయంపై కొంత మంది నాయకులు రాజకీయం చేయటం సబబు కాదని, రాజకీయాలకు ఆలయం వేదిక కాదని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో అన్ని స్థాయి అధికారుల కనుసన్నల్లో ఆలయ నిర్మాణం చేపట్టిన విషయం విధితమే అని ఇటివల అధికారులు ఇచ్చిన నోటీసులను స్వాగతిస్తూ హైకోర్టులో అప్పీల్ చేయగా ఇటివలే చట్టపరంగా ఎటువంటి అవాంతరాలు లేవని తీర్పు ఇచ్చిందని అన్నారు. ఇప్పటికైన క్షేత్ర స్థాయిలో పరిశీలించిన తర్వాత నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. రాజకీయ పరమైన కోణాలను రాజకీయంగా ఎదుర్కోవాలే తప్ప ఆలయంపై ఎటువంటి రాజకీయాలు వద్దు అని హితవు పలికారు.

## ఆదర్శ పద్మశాలీ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

*భూపాలపల్లి, డిసెంబర్31, ప్రభాతవార్త*



భూపాలపల్లి పట్టణంలోని సుభాస్‌కాలనీ ఆదర్శ సహకార సంఘం నూతన కార్యవర్గం ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నికైంది. పట్టణంలోని రామాలయం ఆవరణలో జరిగిన కార్యవర్గ సమావేశంకు గౌరవ సలహాదారులు ఎలగొండ రాజేంద్రప్రసాద్ ముఖ్య అతిధిగా హాజరై నూతన కమిటీని ఎన్నుకోవటం జరిగింది. సంఘం గౌరవ అద్యక్షులుగా గోరంటల విక్రమ్‌సేన, అద్యక్షులుగా కొండ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా దుబాసి రాజయ్య, ఉపాద్యక్షులుగా చీకటి తిరుపతి, గుండేటి రమేష్, సహాయ కార్యదర్శులుగా కౌట్ల అశోక్‌కుమార్, వావిలాల మహేందర్, కోశాధికారిగా కూచన కిషన్ ప్రసాద్, ప్రచార కార్యదర్శిగా తాళ్ల రంజిత్, కార్యవర్గ సభ్యులుగా బూర్ల రమేష్, మామిడాల లక్ష్మణ్, పాసికంటి శ్రీనివాస్, సంగం రవీందర్, గౌరవ సలహాదారులుగా ఎలగొండ రాజేంద్రప్రసాద్, కుసుమ క్రిష్ణమోహన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా పద్మశాలీ సంఘం అద్యక్షులు గోనే భాస్కర్, ప్రధాన కార్యదర్శి భీమనాదుని సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మండల కాంగ్రెస్ సంయుక్త కార్యదర్శిగా అనీల్

*నెల్లికుదురు, డిసెంబర్ 31, ప్రభాతవార్త*

మండల కాంగ్రేస్ సంయుక్త కార్యదర్శిగా మండలంలోని నైనాల గ్రామానికి చెందిన అకుల అనీల్‌ను నియమించినట్లు,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన మాజీ జడ్పిటీసి ఎచ్ వెంకటేశ్వర్లుతో కలిసి నియామకం పత్రాన్ని అందచేసినట్లు మండల కాంగ్రేస్ అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్‌గౌడ్ తెలిపారు.ఈ సందర్భంగా అనీల్ మాట్లాడుతూ....తన నియామకానికి సహాకరించిన ఎన్ఎస్‌యుఐ మండల అధ్యక్షులు సాగర్ గౌడ్,గ్రామ పార్టీ అధ్యక్షులు యాసం యాకయ్య,ఆకుల వెంకన్న,దండంపెల్లి సైదులుకు కృతజ్ఞతలు తెలిపారు.


## శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో మిని కళ్యాణం

*నెల్లికుదురు, డిసెంబర్ 31, ప్రభాతవార్త*

తొర్రూరు మండలంలోని సన్నూరు శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో కేసముద్రం మాజీ ఎంపిపి వెంకటస్వామి,బాగ్యలక్ష్మి దంపతులు వారి కుటుంబ సభ్యులతో కలిసి ఆదివారం స్వామి వారి మిని కళ్యాణోత్సవ వేడుకను నిర్వహించారు.కాగ స్వామి వారి కళ్యాణాన్ని మాజీ ఎంపిపి దంపతులు శ్రీవెంకటేశ్వరస్వామి వారి ఆలయంలో నిర్వహించిన ఓ శుభకార్యక్రమం అనంతరం కళ్యాణం నిర్వహించి మొక్కులు చెల్లించు కున్నారు. ఈ వేడుకలో కుటుంబ సబ్యులు మాధవస్వామి, భాస్కర్, రాఘవేంద్రస్వామి,స్పందన,స్వప్న,జూహ్నావిలతోపాటు పలువురు బందువులు పాల్గొన్నారు.

## నవదంపతులకు ఎంపి కవిత ఆశీర్వాదం

*నెల్లికుదురు, డిసెంబర్ 31, ప్రభాతవార్త*



మండలం లోని మేచరాజు పెల్లి గ్రామానికి చెందిన మహబాద్ ఎంపి మాలోతు కవితమ్మ అభిమాని నక్క హరీష్ ఇటీవల ప్రేమవివాహాం చేసుకున్న నేపద్యంలో ఆదివారం జిల్లా కేంద్రంలో ఎంపి కవితక్కను కలిసి దంపతులు అశీర్వాధం తీసుకున్నట్లు ఎర్రబెల్లిగూడెం పిఏసిఎస్ డైరెక్టర్ కొయ్యేడి వెంకన్న తెలిపారు.




# వేడుకలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

**- ఎస్ఐ మహేందర్**

పెద్దపల్లి, ప్రభాతవార్త.

పెద్దపల్లి పట్టణ, మండల ప్రజలు డిసెంబర్ 31 వేడుకలను ప్రశాంత వాతావరణలో జరుపుకోవాలని పెద్దపల్లి ఎస్ఐ మహేందర్ సూచించారు. శృతి మించి ప్రవర్తించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ సారి 31 వేడుకలను ప్రతి ఒక్కరూ తమ కుటుంబ సభ్యులతో కలిసి ఇంటి వద్దనే ఆనందంగా గడుపుకోవాలని తెలిపారు. డిసెంబర్ 31 నాటు రాత్రి తీసుకోవాల్సిన జాగ్రత్తలకు సంబంధించి భద్రత, ప్రమాద నష్ట నివారణ దృష్ట్యా పోలీసు వారి తరపున సూచనలు చేశారు. మహిళలు, పిల్లలు త్వరగా ఇళ్లకు చేరుకోవాలని, రాత్రి పూట బయట తిరిగి అవస్థలు పడవద్దని, ఎవరన్న అసభ్యంగా ప్రవర్తిస్తే వెంటనే 100కు కాల్ చేసి చెప్పాలని, మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, అలా నడిపే వ్యక్తుల గురించి డివిజన్ వ్యాప్తంగా డ్రంక్ అండ్ డ్రైవ్‌లు నిర్వహించి కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరిం చారు. అధిక వేగంతో వాహనాలు నడపటం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, హెల్మెట్ లేకుండా వాహనాలు నడపవద్దని, మైనర్ యువకులకు బైక్‌లు ఇవ్వడం వల్ల ప్రమాదాలు జరుగవచ్చని, తల్లిదండ్రులు మైనర్ యువకులకు బైక్‌లు ఇవ్వవద్దని, పట్టుబడితే వాహనం ఇచ్చిన వారి మీద కూడా కేసులు నమోదు చేయడం జరుగుతుందని, అధిక శబ్దాలను చేస్తూ అజాగ్రత్తగా వాహనాలు నడపరాదని, గుంపులు గుంపులుగా రోడ్లపై కేకలు వేస్తూ తిరగడం, వాహనాలతో ర్యాలీగా వెళ్లడం చేయరాదని అన్నారు. ఒంటి గంట తరువాత అనవసరంగా బయట వాహనాల మీద తిరిగితే, వాహనాలు సీజ్ చేస్తామని హెచ్చరించారు.



బహిరంగ ప్రదేశాల్లో, ప్రభుత్వ స్థలాల్లో మద్యం సేవిస్తే చట్టపరమైన చర్యలు తీనుకుంటామని, పోలీసు శాఖ తీసుకునే ముందస్తు రక్షణ చర్యలకు ప్రజలు సంపూర్ణ సహాయ, సహకారాలు అందించాలని కోరారు.

# ఎస్‌జిఎఫ్ హ్యాండ్ బాల్ రాష్ట్ర స్థాయి పోటీలకు రాఘవాపూర్ విద్యార్థుల ఎంపిక

పెద్దపల్లి, ప్రభాతవార్త.

జనవరి 01, 2024 నుంచి జనవరి 03, 2024 మహబూబ్ నగర్‌లో జరుగబోయే హ్యాండ్ బాల్ రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు జడ్పిహెచ్ఎస్ రాఘవాపూర్ విద్యార్థులు హ్యాండ్ బాల్ రాష్ట్ర స్థాయి అండర్ 17 క్రీడా పోటీలకు ఎంపికైన సందర్భంగా జడ్పిహెచ్ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి.హను మంతు విద్యార్థులకు బహుమతి ఇస్తూ అభినందించారు. ఎంపికైన క్రీడాకారులు దూలం వైష్ణవి, తిరుమల, హాసిని, 10వ తరగతి విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల పిఇటి డాక్టర్ వేల్పుల సురేందర్ తెలపడం జరిగింది. విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయులు యూ.రమేష్, లక్ష్మిప్రసన్న, రపత్ సుల్తానా, టి.శ్రీనివాస్, కె.రాజు, కె.శ్రీకర్, సిహెచ్.జయలక్ష్మి, సిఆర్‌పి శ్రీలత, మాలశ్రీ, సుజన్య, తల్లిదండ్రులు దూలం సంపత్, తిరుమల, లింగమూర్తి



అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

## శ్రీ ఆదర్శలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



*చింతకాని, డిసెంబర్ 31, ప్రభాతవార్త :*

చింతకాని మండలం నాగులవంచ శ్రీ ఆదర్శ విద్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉపాద్యాయులు, విద్యార్థులు 2023కు వీడ్కోలు పలుకుతూ 2024కు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్బంగా పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో 10వ తరగతి విద్యార్థులు కేక్ కట్ చేసి మిఠాయి పంచుకున్నారు. 10వ తరగతి పరీక్షలలో ఉన్నత ఫలితాలు సాదించాలని పాఠశాల కరస్పాండెంట్ బోడేపూడి కిరణ్ విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ చావా అరుణ్‌కుమార్, ఉపాధ్యాయులు బోళ్ళ రేణుక, రెడ్డిమళ్ళ వినీల, బోళ్ళ గోపిచంద్, జొన్నలగడ్డ శ్రీనివాస్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి ఎమ్మెల్యేకు ఘన సన్మానం

పెద్దపల్లి, ప్రభాతవార్త.



పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావును పెద్దపల్లి జిల్లా అఖిల గాండ్ల తిలకుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. స్థానిక సిరి పంక్షన్ హాల్‌లో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావుకు శాలువాలు కప్పి పూలబొకేలు అందజేసి ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పెద్దపల్లి నియోజక వర్గంలోని అఖిల గాండ్ల సంక్షేమ సంఘానికి అన్ని రకాలుగా సహాయ, సహకారాలతోపాటు అఖిల గాండ్ల సంక్షేమ సంఘం అభ్యున్నతికి అన్ని విధాల సహాయ, సహకారాలు అందిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, అఖిల గాండ్ల తిలకుల సంక్షేమ సంఘం నాయకులు, మహిళలు, యువకులు తదితరులున్నారు.

## ఎలక్ట్రానిక్ మీడియా ఎన్నికలు

గోదావరిఖని, ప్రభాతవార్త.

గోదావరిఖని ప్రెస్‌క్లబ్ అనుబంధంగా కొనసాగు తున్న ఎలక్ట్రానిక్ మీడి యా ఎన్నికలు ప్రెస్‌క్లబ్ ఆడిటోరియంలో అధ్య క్షులు పూదరి కుమార్ సారథ్యంలో ఆదివారం ప్రశాంతంగా జరిగాయి.



స భ్యుల అభి ప్రాయం మేరకు నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా బైరం సతీష్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా మామిడి సత్యనారాయణ, కోశాధికారిగా మిక్కిలి శ్రీనివాస్ ఎన్నిక అయ్యారు. ఉపాధ్యక్షులుగా ఆవుల కృష్ణ, చందుపట్ల తిరుపతి రెడ్డి, సహాయ కార్యదర్శిగా జాన్ సుందర్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఆకునూరి రమేష్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికకు సహకరించిన సభ్యులందరికీ కొత్త కమిటీ తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్‌మాజీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దొబ్బెల చంద్రశేఖర్, ఆరెల్లి కుమార్‌తోపాటు ఎలక్ట్రానిక్ మీడియా సభ్యులు పాల్గొన్నారు.

## పుస్తె మట్టెల వితరణ

ముస్తాబాద్, ప్రభాతవార్త.





ముస్తాబాద్ మండలం సేవాలాల్ తండా గ్రామంలో ధరాం సోత్ రాజవ్వకి కీ॥శే శంకర్ నాయక్ దంపతుల కూరుతు నిర్మల వివాహానికి అండగా పుస్తె మట్టెలను ముస్తాబాద్ ఎంపిపి జనగామ శరత రావు ఆదివారం అందజేశారు. పుస్తె మట్టెలను వధువు తల్లిదండ్రులకు వారి నివాసం వద్ద సర్పంచ్ శ్రీనివాస్ నాయక్, నాగుల శ్రీనివాస్ గౌడ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో కట్టబాపు రావు, రెడ్డి నాయక్, నర్సింహులు నాయక్, పంతులు నాయక్, బిఆర్ఎస్ సోషల్ మీడియా నాయకులు బద్దిపడగ నందు, గున్నాల రాజ్ కుమార్ గౌడ్ పాల్గొన్నారు. బాధిత కుటుంబ సభ్యులు ఎంపిపి జనగామ శరత్‌రావుకు కృతజ్ఞతలు తెలిపారు. బడుగు, బలహీన వర్గాలకు బిఆర్ఎస్ పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని ఎంపిపి జనగామ శరత్ రావు తెలిపారు.

## పోగొట్టుకున్న సెల్ అందజేసిన ఎస్సై

ఎలిగేడు,ప్రభాతవార్త :

ఎలిగేడు మండలం నారాయణపల్లె గ్రామానికి చెందిన అన్నం మధుకర్ జూలపల్లి నుండి వచ్చే దారిలో సెల్ఫోన్ పోగొట్టుకున్నారు. జూలపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా సిఈఐ ఆర్ పోర్టల్ ద్వారా వివరాలు నమోదు చేసుకొని గుర్తించిన ఫోనును జూలపల్లి ఎస్సై ఏ.వెంకటకృష్ణ బాధితునికి అందజేశాడు. సెల్ ఫోన్లు పోగొట్టుకున్న దొంగతనానికి గురైన పోర్టల్ ద్వారా గుర్తించి అందజేస్తామన్నారు. ఈ అవకాశాన్ని సెల్ ఫోన్లు పోగొట్టుకున్న ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



## మల్లికార్జున స్వామి దర్శించుకున్న చల్మెడ



చందుర్తి, ప్రభాతవార్త.

చందుర్తి మండలం నర్సింగాపూర్ గ్రామంలో కొలువుదీరిన శ్రీ మోహినికుంట మల్లికార్జున స్వామిని బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజక వర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మి నర్సింహా రావు ఆదివారం దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారి జాతర కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. స్వామివారి కల్యాణాన్ని పట్నాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మినర్సింహ రావు స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ రాపల్లి గంగాధర్, నాయకులు మ్యాకల ఎల్లయ్య, ఏనుగుల శ్రీనివాస్, తిప్పని శ్రీనివాస్, పొన్నాల శ్రీనివాస రావు, మారాటి మల్లిక్, శ్రావణ్, అబ్రహం తదితరులున్నారు. అనంతరం రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ ఎంపిపి బైరగోని లావణ్య భర్త రమేష్‌ను పరామర్శించారు.

## ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు ఘన స్వాగతం

చందుర్తి, ప్రభాతవార్త.



ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆదివారం చందుర్తి మండలం సనుగుల గ్రామాన్ని సందర్శించగా, గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు రామిని సాయి, ఏగోలపు శ్రీనివాస్, ముస్కు ముకుంద రెడ్డి, నాగయ్య గౌడ్, అనిల్, ఎగోలపు అంజయ్య, బొంత సురేందర్ రావు,పృథ్వీ రాజు, రాధారపు రాజు, ఒద్యారపు వేణు తదితరుతు పుష్ప గుచ్ఛ మిచ్చి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ స్థానిక గోవిందరాజుల స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.




# కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికులకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలి

**-ఐఎఫ్‌టియు డిమాండ్**

*ఖమ్మం కార్పొరేషన్,ప్రభాతవార్త:*

కొత్తగా వచ్చిన గవర్నమెంట్ ఎన్నికల సందర్భంగా సంఘటిత అసంఘటిత కార్మికులకు తాను ప్రకటించిన మేనిఫెస్టోలో నివాగ్దానాలను అమలు చేయాలని ఐఎఫ్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రామయ్య డిమాండ్ చేశారు. ఆదివారం రామ నర్సయ్య విద్యానికేంద్రంలో(ఐఎఫ్‌టియు ఆఫీస్) జిల్లా అధ్యక్షులు ఏ.వెంకన్న అధ్యక్షతన జరిగిన సమావేశంలో జి.రామయ్య మాట్లాడుతూ.. గత ప్రభుత్వాలు కార్మికులకు ఇచ్చిన వాగ్దానాల అమలు చేయకుండా కార్మికులలను మోసం చేసిందని వారు విమర్శించారు. నూతనంగా ఏర్పడిన ప్రభుత్వాలు కార్మికులకు, ఆశ, అంగన్వాడీ, మధ్యాహ్న భోజనం, మున్సిపల్ గ్రామపంచాయతీ కార్మికులకు వేతనాలు పెంచాలని వారు డిమాండ్ చేశారు. ఇప్పటికైనా గత పాలకుల లాగా కాకుండా ఆటో కార్మికులకు ఆదుకోవాలని, ముఖ్యంగా డిగ్రీలు చదివి ఉద్యోగాలు రాక ఆటోలు నడుపుతూ పట్టణంలో జీవిస్తున్న ఆటో కార్మికులకు ప్రభుత్వం ఆదుకోవాలని వారు కోరారు. ఐఎఫ్‌టియు జిల్లా సహాయ కార్యదర్శి ఏ.అశోక్, వెల్లదండి బాబు, జిల్లా ఉపాధ్యక్షులు డి.శ్రీనివాసరావు, సీవై పుల్లయ్య, ఎస్‌కె.లాల్ మియా, పి.రాందాస్, ఏ.శరత్, కే.పుల్లారావు, కే.శ్రీనివాస్, జి.గురవయ్య తదితరులు పాల్గొన్నారు.




## ఐఎన్‌టీయూసీ నాయకులకు సన్మానం

*చుంచుపల్లి, డిసెంబర్ 31 - ప్రభాతవార్త:*



సింగరేణి గుర్తింపు ఎన్నికల్లో ఘన విజయం సాధించిన ఐఎన్‌టీయూసీ నేతలు, సింగరేణి ఎన్నికల్లో కష్టపడి పనిచేసిన ప్రతీ ఒక్కరికీ పేరుపేరున ధన్యవాదాలు తెలుపుతున్నట్లు ఎండీ రజాక్ అన్నారు. ఆయన ఆధ్వర్యంలో ఐఎన్‌టీయూసీ గెలుపులో కీలకపాత్ర పోషించిన తూము చౌదరి, ఆళ్ల మురళి, డాక్టర్ శంకర్ నాయక్, నాగేంద్ర త్రివేది, పెద్దబాబులను సన్మానించారు. శాలువ కప్పి సత్కరించారు. చిలక రాజయ్య, భీముడు, నాగరాజు, గౌస్, సత్తార్, మోహన్‌రెడ్డి, విప్లవరెడ్డి, నటరాజ్, జల్లి కిరణ్, గోపి, నాగిరెడ్డిలు పాల్గొన్నారు.

## సీఐటీయూ ఆటో యూనియన్ నేత రింగు వెంకటయ్య అకాల మృతి

*కొత్తగూడెం, డిసెంబర్ 31 - ప్రభాతవార్త:*



కొత్తగూడెం సీఐటీయూ ఆటో యూనియన్ నాయకుడు, పందు గా పిలిచే కామ్రేడ్ రింగు వెంకటయ్య నేడు హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరణించాడు. గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న వెంకటయ్య ఇంటి వద్దే ఉంటూ చికిత్స పొందుతూ ఉన్నారు. ఆరోగ్యం క్షీణించడంతో పది రోజుల క్రితం హైదరాబాద్‌కి తరలించడం జరిగింది. చికిత్స పొందుతూ నేడు ఉదయం నిమ్స్ ఆస్పత్రిలో మరణించారు. ఆయన మృతి వార్త తెలుసుకున్న సీఐటీయూ, సీపీఎం నాయకులు దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు.

## ఖమ్మం ప్రజలందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు

**-ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ**

*ఖమ్మం కార్పొరేషన్,ప్రభాతవార్త:*



నూతన సంవత్సరం 2024 పురస్కరించుకొని ఖమ్మం జిల్లా ప్రజలకు ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో నిండు నూరేళ్లు సుఖంగా, సంతోషంగా జీవించాలని, తమ సంపద సమృద్ధి కలుగాలని ఆకాంక్షించారు. కొత్త సంవత్సరంలో ప్రజలకు అంత మంచే జరగాలని, తమ లక్ష్యాలు నెరవేరాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నా అని ప్రకటన ద్వారా పేర్కొన్నారు.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి పువ్వాడ

*ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:*



నూతన సంవత్సరం 2024 పురస్కరించుకొని ఖమ్మం జిల్లా ప్రజలకు మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో నిండు నూరేళ్లు సుఖంగా, సంతోషంగా జీవించాలని, తమ సంపద సమృద్ధి కలుగాలని ఆకాంక్షించారు. కొత్త సంవత్సరంలో ప్రజలకు అంత మంచే జరగాలని, తమ లక్ష్యాలు నెరవేరాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నా అని ప్రకటన ద్వారా పేర్కొన్నారు.

## వ్యక్తిని జైలుపాలు చేసిన గులేరు..!!

*జనగామ టౌన్, డిసెంబరు 31 ప్రభాతవార్త :*



గురితప్పిన గులేరు ఓ వ్యక్తిని జైలు పాలుచేసిన సంఘటన జనగామ పట్టణంలో చోటుచేసుకుంది. ఆర్‌పీఎఫ్ సీఐ సంజీవరావు కథనం ప్రకారం... జనగామకు చెందిన హరిబాబు పిట్టలను కొట్టి వాటిని ఆహారంగా తీసుకుంటుంటారని, ఈ నేపథ్యంలో జనగామ సమీపంలోని శుక్రవారం మధ్యాహ్నం పిట్టలు కొట్టడానికి గులేరుతో ప్రయత్నించడంతో అదికాస్తా గురితప్పి పొరపాటున విశాఖపట్నం నుంచి హైదరాబాద్ వైపు వెళ్లుతున్న 20833నంబరు గల వందేభారత్ ట్రైన్ కిటికీ అద్దం పగులడంతో కేసు నమోదు చేసుకున్న ఆర్‌పీఎఫ్ పోలీసులు సంఘటన జరిగిన ప్రాంతంలో విచారించారు. కాగా, ఈసంఘటనకు పాల్పడింది హరిబాబు అని తెలియడంతో శనివారం సాయంత్రం హరిబాబు వద్దనున్న గులేరును సీజ్‌చేసి అతిడిని అరెస్టు చేసి జైలుకు తరలించినట్లు తెలిపారు. కాగా, ఆహారంకోసం పిట్టలను గులేరుతో కొట్టబోతే అదికాస్తా గురితప్పి వందేభారత్ ట్రైన్‌కు తగిలిందని, తన తప్పేమి లేదని సదరు బాధితుడు హరిబాబు ఆవేదన వ్యక్తంచేశాడు.

## బలిజసంఘం రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శిగా సోమేశ్వర్

*పాలకుర్తి, డిసెంబరు 31 ప్రభాతవార్త :*

పాలకుర్తి మండలకేంద్రం వీరశైవ లింగాయత్ బలిజ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మండలంలోని వల్మిడి గ్రామానికి చెందిన కడపల్ల సోమేశ్వర్ నియమితులయ్యారు. ఈ మేరకు సంఘ రాష్ట్ర అధ్యక్షులు పటోళ్ల సంగమేశ్వర్ నియామక పత్రాన్ని సోమేశ్వర్‌కు అందచేశారు. ఈసందర్భంగా సోమేశ్వర్ మాట్లాడుతూ బలిజ సామాజిక వర్గ యువత అభివృద్ధికి, విద్య, ఉపాధి కల్పనకు చిత్తశుద్ధితో కృషిచేస్తానని, బలిజ కులస్తులకు జాతీయస్థాయిలో ఓబీసీ రిజర్వేషన్ సాధనకోసం జరిగే పోరాటంలో ముందుంటానని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం లింగాయత్ లింగ బలిజలను ఓబీసీ జాబితాలో చేర్చకపోవడం వల్ల విద్య, ఉపాధి అవకాశల్లో తీవ్రంగా నష్టం జరుగుతుందని ఆవేదన వ్యక్తంచేశారు. ఐక్యతతోనే బలిజ సామాజిక వర్గ సమస్యల పరిష్కారం సాధ్యమని తెలిపారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర నాయకులకు సోమేశ్వర్ కృతజ్ఞతలు తెలిపారు.

## లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో బాడీ ఫ్రీజర్ పంపిణీ

*కొడకండ్ల, డిసెంబరు 31 ప్రభాతవార్త :*

మండలానికి చెందిన లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా గవర్నర్ లయన్ వెంకటేశ్వరరావు సహకారంతో మండలానికి బాడీ ఫ్రీజర్ అందచేశారు. ఈ అవకాశాన్ని అవసరం వచ్చిన వారు ఉచితంగా సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు పేరం రాము, సెక్రటరీ దోర్నం ప్రభాకర్, స్థానిక సర్పంచ్ పసునూరి మధుసూదన్, ఉపసర్పంచ్ రమేష్, గ్రామపంచాయతీ సెక్రటరీ శ్రీనివాస్, క్లబ్ సభ్యులు సుంకరనేని కోటేశ్వర్, దామెర రమేష్, జ్ఞానేశ్వరచారి, మోడపల్లి సోమన్న పాల్గొన్నారు.

## బీఎస్‌పీ జిల్లా అధ్యక్షునిగా మడిపడిగ చంద్రశేఖర్

*జనగామ టౌన్, డిసెంబరు 31 ప్రభాతవార్త :*



బీఎస్‌పీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్.ప్రవీణ్‌కుమార్ బహుజన సమాజ్‌పార్టీలో యువకులకు అత్యధికంగా ప్రాధాన్యత ఇస్తూ బీఎస్‌పీ జిల్లా అధ్యక్షునిగా స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గం లింగాలఘణపురం మండల సిరిపురం గ్రామానికి చెందిన యువనాయకుడు, బహుజన వాది విద్యావంతుడు మడిపడిగ చంద్రశేఖర్‌ను రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఏకగ్రీవంగా జిల్లా అధ్యక్షునిగా ఎంపికచేశారు. నూతనంగా ఎంపికైనా చంద్రశేఖర్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో జిల్లా నాయకత్వం ఏకగ్రీవంగా తనను ఎంపిక చేసినందుకు బీఎస్‌పీ రాష్ట్ర కమిటీకి, జిల్లాపార్టీ, రాష్ట్ర, జిల్లా నియోజకవర్గ మండల కార్యకర్తకు, నాయకులు ధన్యవాదాలు తెలిపారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో బహుజన వాదులను గెలిపించడంకోసం నిరంతరం పనిచేస్తానని తెలియచేశారు. అనంతరం జనగామ జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేశారు. కార్యక్రమంలో జనగామ జిల్లానాయకులు జేరిపోతుల కుమార్, రాపాక శ్రీశైలం, ఇరుగు మహేందర్, నాగులపల్లి అశోక్, కల్వల దయాసాగర్, కొంపల్లి భిక్షపతి పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో శ్రీరాముని శోభాయాత్ర

*బచ్చన్నపేట, డిసెంబరు 31 ప్రభాతవార్త :*

శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్టు ఆధ్వర్యంలో బచ్చన్నపేట మండలకేంద్రంలో అయోధ్యనుంచి వచ్చిన అక్షింతలను అన్ని గ్రామ కమిటీలకు అందచేయడం జరిగింది. ఈసందర్భంగా శోభాయాత్ర మండలకేంద్రంలోని చౌరస్తానుంచి చెన్నకేశవ ఆలయం వరకు నిర్వహించారు. యాత్రలో పెద్దసంఖ్యలో మహిళాభక్తులు పాల్గొన్నారు. ఈసందర్భంగా తీర్థ క్షేత్ర ట్రస్టు జిల్లా ప్రతినిధి దొంతుల శేఖర్, మంచాల రవీందర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని గ్రామాలకు ఈరోజుతో అక్షింతలు చేరాయని, గ్రామాల వారిగా జనవరి1నుంచి 15వ తేదీ వరకు వితరణ జరుగుతుందన్నారు. అన్ని మండల కమిటీలు గ్రామ కమిటీలు వేయడం జరిగింది. భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొంటుండడం సంతోషదాయకం అన్నారు. ఈ కమిటీలు జనవరి 22వరకు పనిచేస్తాయన్నారు. కార్యక్రమాన్ని భక్తులు పెద్దఎత్తున విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కొండి వెంకటరెడ్డి కొత్తపల్లి రాజయ్య, పెండెం నాగేష్, సద్దిసోమిరెడ్డి, పురాణం రాంబాబు, దొంతుల చంద్రమౌళి, ఏల కృష్ణ, పులిగిల్ల సుఖేష్, జూకంటి గణేష్ పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే గారు.. ఎన్ని పవర్ సెంటర్లు పెడతారు...

**- బీఎస్పీ నియోజకవర్గ ఇంచార్జి కామేష్**

*పాల్వంచ, డిసెంబర్ 31 - ప్రభాతవార్త:*

నియోజకవర్గంలో ఒక్క ఎమ్మెల్యే గెలిస్తే మూడు నాలుగు పవర్ సెంటర్లు ప్రత్యక్షమవుతున్నాయని బీఎస్పీ పార్లమెంట్ జోనటల్ ఇంచార్జి యెర్రా కామేష్ ఆరోపించారు. ఆదివారం పాల్వంచలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ... ఇటీవల జరిగిన ఎన్నికల్లో కొత్తగూడెం నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా కూనంనేని సాంబశివరావు గెలిచారని, కానీ ఎలాంటి అధికారిక హోదా లేని డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పలు మున్సిపల్ వార్డుల్లో పర్యటనలు చేస్తున్నారని ఆరోపించారు. అంతేకాకుండా పాల్వంచ మున్సిపల్ కార్యాలయంలో కమీషనర్‌ను పక్కన పెట్టుకొని దందా చేస్తున్నారని ఆరోపించారు. గతంలో ఇలా చేసిన మాజీ ఎమ్మెల్యే పరిస్థితి ఎలా ఉందో అందరికీ తెలుసునని అన్నారు. ఎలాంటి




అధికారిక హోదా లేకుండా ప్రోటోకాల్ పాటించకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరించాలని అనుకుంటే మాత్రం చూస్తు ఊరుకోమన్నారు. ఈ నెల 10వ తేదీన ఆరోగ్యశ్రీ పథకం ప్రారంభం, ధాన్యం కొనుగోలు కేంద్రం, క్రిస్మస్ కానుల పంపిణీ, ప్రజా పాలన ధరఖాస్తుల స్వీకరణ వరకు జరుగుతున్న ప్రోటోకాల్ ఉల్లంఘన వివరాలు సేకరించి త్వరలో కలెక్టర్‌కు ఫిర్యాదు చేయనున్నట్లు చెప్పారు. ఈకార్యక్రమంలో కేతిని కుమారి, కాటబోయిన వసుంధర, జెట్టి ఆనందరావు, తాటిపాముల హరికృష్ణ, నౌతన్‌లు పాల్గొన్నారు.




## జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

*కొత్తగూడెం టౌన్, డిసెంబర్ 31 - ప్రభాతవార్త:*



జిల్లా ప్రజలకు బీఎస్పీ కొత్తగూడెం అసెంబ్లీ ఇంచార్జి యెర్రా కామేస్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలు కుటుంబ సమేతంగా సంతోషంగా వేడుకలు జరుపుకోవాలని, ఈ నూతన సంవత్సరం వారి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని అన్నారు. నూతన సంవత్సరంలో ఒక మంచి పనితో ప్రారంభించుకోవాలని సూచించారు. జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులకు, రైతులకు ఆయన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

*కొత్తగూడెం టౌన్, డిసెంబర్ 31 - ప్రభాతవార్త:*



జిల్లా ప్రజలకు పాల్వంచ మండలం రంగాపురం సర్పంచ్ ఎం.హరి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలు కుటుంబ సమేతంగా సంతోషంగా వేడుకలు జరుపుకోవాలని, ఈ నూతన సంవత్సరం వారి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని అన్నారు. నూతన సంవత్సరంలో ఒక మంచి పనితో ప్రారంభించుకోవాలని సూచించారు. జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులకు, రైతులకు ఆయన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

*కొత్తగూడెం టౌన్, డిసెంబర్ 31 - ప్రభాతవార్త:*



జిల్లా ప్రజలకు పాల్వంచ కో ఆపరేటీవ్ సొసైటీ ఉపాధ్యక్షుడు కాంపెల్లి కనకేష్ పటేల్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలు కుటుంబ సమేతంగా సంతోషంగా వేడుకలు జరుపుకోవాలని, ఈ నూతన సంవత్సరం వారి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని అన్నారు. నూతన సంవత్సరంలో ఒక మంచి పనితో ప్రారంభించుకోవాలని సూచించారు. జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులకు, రైతులకు ఆయన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే నూతన సంవత్సర శుభాకాంక్షలు

*కొత్తగూడెం, డిసెంబర్ 31 - ప్రభాతవార్త:*



కొత్తగూడెం నియోజకవర్గ ప్రజలకు, జిల్లా ప్రజానీకానికి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషాలు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కొత్త ఏడాదిలో సరికొత్త ఆలోచనలు, ఆశయాలు, లక్ష్యాలతో ముందుకు సాగాలని అందరికీ మంచి జరగాలని ఆకాంక్షించారు. ముఖ్యంగా విద్యార్థులు, యువకులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని ఆ దిశగా కృషి చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న గ్యారెంటీ పథకాలు కొత్త సంవత్సరంలో ప్రతీ పేదవాడికి అందిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.



## రవినాయక్‌కు మహానంది పురస్కారం

*పాల్వంచ, డిసెంబర్ 31 - ప్రభాతవార్త:*



హైదరాబాద్‌లోని త్యాగరాజ గానసభలో జరిగిన తెలుగు సంస్కృతి సాహితి సేవా ట్రస్టు నిర్వహించిన తెలుగు సంస్కృతి జాతీయ మహానంది పురస్కారాన్ని పాల్వంచకు చెందిన రంగాపురం వాసి బానోత్ రవినాయక్‌కు అందించారు. అతిథులు, కళాకారులకు తన గానం వినిపించి అందరినీ ఆకట్టుకున్నారు. గొప్ప ప్రతిభ కనపర్చినందుకు రవినాయక్‌కు సంస్థ చైర్మన్ శ్రీనివాస్, అతిథులు చేతుల మీదుగా జాతీయ మహానంది పురస్కారంతో పాటు బంగారు పతకం కూడా అందుకున్నారు.



## కోతయ్యను పరామర్శించిన కనుకుంట్ల

*చుంచుపల్లి, డిసెంబర్ 31 - ప్రభాతవార్త:*

ఇటీవల అనారోగ్య కారణంగా ఆస్పత్రిలో చికిత్స పొంది ఇంటికి వచ్చిన చుంచుపల్లి మండల టీడీపీ అధ్యక్షుడు మన్నేపల్లి కోటయ్య సతీమణిని టీడీపీ నియోజకవర్గ ఇంచార్జి కనుకుంట్ల కుమార్ పరామర్శించారు. విద్యానగర్‌లోని వారి ఇంటికి వెళ్లి ఆమె యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. కనుకుంట్ల వెంట టీడీపీ యువ నేతలు ఎండీ అక్బర్ పాషా, తాండూరి దుర్గాప్రసాద్, ఎండీ తాజ్,సాయి ప్రకాస్‌లు పాల్గొన్నారు.



## జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

*కొత్తగూడెం టౌన్, డిసెంబర్ 31 - ప్రభాతవార్త:*



జిల్లా ప్రజలకు కొత్తగూడెం మున్సిపల్ వైస్ చైర్మన్ వేలునపల దామోదర్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలు కుటుంబ సమేతంగా సంతోషంగా వేడుకలు జరుపుకోవాలని, ఈ నూతన సంవత్సరం వారి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని అన్నారు. నూతన సంవత్సరంలో ఒక మంచి పనితో ప్రారంభించుకోవాలని సూచించారు. జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులకు, రైతులకు ఆయన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన కనుకుంట్ల దంపతులు

*కొత్తగూడెం టౌన్, డిసెంబర్ 31 - ప్రభాతవార్త:*



జిల్లా ప్రజలకు టీడీపీ నియోజకవర్గ ఇంచార్జి, మాజీ కౌన్సిలర్ కనుకుంట్ల కుమార్, వెంకటరమణ దంపతులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలు కుటుంబ సమేతంగా సంతోషంగా వేడుకలు జరుపుకోవాలని, ఈ నూతన సంవత్సరం వారి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని అన్నారు. నూతన సంవత్సరంలో ఒక మంచి పనితో ప్రారంభించుకోవాలని సూచించారు. జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులకు, రైతులకు ఆయన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

*కొత్తగూడెం టౌన్, డిసెంబర్ 31 - ప్రభాతవార్త:*



జిల్లా ప్రజలకు తాళ్లూరి నాగలక్ష్మీ యారో ఎంటర్ ప్రైజెస్ అధినేత, స్వేరోస్ జిల్లా అధ్యక్షుడు తాళ్లూరి హరిబాబు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలు కుటుంబ సమేతంగా సంతోషంగా వేడుకలు జరుపుకోవాలని, ఈ నూతన సంవత్సరం వారి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని అన్నారు. నూతన సంవత్సరంలో ఒక మంచి పనితో ప్రారంభించుకోవాలని సూచించారు. జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులకు, రైతులకు ఆయన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

# నియోజకవర్గాభివృద్ధికి అడుగులు వేద్దాం

- మౌలిక వసతులు కల్పన, సంక్షేమ పథకాల అమలు లక్ష్యం
- ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు



చుంచుపల్లి, డిసెంబర్ 31 – ప్రభాతవార్త: చట్టాలను గౌరవిస్తూ, సాంకేతిక ఇబ్బందులను అధిగమించి కొత్తగూడెం నియోజకవర్గ సమగ్రాభివృద్ధి వైపు అడుగులు వేద్దామని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. చుంచుపల్లి మండలం పరిధిలోని విద్యానగర్ కాలనీ శ్రీరామ్ ఫంక్షన్ హాల్‌లో శనివారం రాత్రి ఉమ్మడి చుంచుపల్లి గ్రామ పంచాయతీకి చెందిన పలువురు ప్రముఖులు, ప్రజలు పూలమాలలు, శాలువాలతో కూనంనేనిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... తాను ఎమ్మెల్యేగా చేసిన కాలంలో నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టానని, గతం కంటే మరింత అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం నుంచి పెద్ద మొత్తంలో నిధులు రాబట్టేందుకు ఇప్పటికే ప్రణాళిక రూపొందించామని అన్నారు. అందరి సహకారంతో ఉమ్మడి చుంచుపల్లి పంచాయతీని నగరాలకు ధీటుగా అభివృద్ధి చేసుకున్నామని, మరింత అభివృద్ధి సాధించేందుకు శక్తివంచన లేకుండా వసతులు కల్పించడంతో పాటు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతీ కుటుంబానికి అందించేందుకు చర్యలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో సాబీర్‌పాషా, దుర్గారాశి వెంకన్న, వాసిరెడ్డి మురళి, మాధవరావు, పద్మ, బానోత్ గోవిందు, యాండ్ర మహేష్, ప్రభాకర్‌రావు, బానోత్ లక్ష్మీ, అల్లాడి నరసింహారావు, శ్రీనివాసరెడ్డి, పోలిన శ్రీనివాస్, దుర్గారావు, భూక్యా రాంబాబు, సుగుణ, భాగం మహేశ్వరరావులు పాల్గొన్నారు.



## పోలీస్ క్రీడల్లో మహిళా కానిస్టేబుల్‌కు 3 బంగారు పతకాలు

కొత్తగూడెం క్రైం, డిసెంబర్ 31 – ప్రభాతవార్త: కొత్తగూడెం త్రీటౌన్‌లో పనిచేస్తున్న కానిస్టేబుల్ రత్నకుమారి పోలీస్ సీనియర్ అథ్లెటిక్ ఛాంపియన్‌షిప్‌లో మూడు బంగారు పతకాలు సాధించారు. ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన ఈ క్రీడల్లో ఆమె పాల్గొని పతకాలు సాధించడంతో త్రీటౌన్ సీఐ, ఎస్సైలు, పోలీసు సిబ్బంది అభినందించారు.

## ఘనంగా అయోధ్య అక్షింతల శోభాయాత్ర



పాల్వంచ, డిసెంబర్ 31 – ప్రభాతవార్త: పాల్వంచ పట్టణంలో ఆర్ఎస్ఎస్, వీహెచ్‌పీ ఆధ్వర్యంలో అయోధ్య అక్షింతల శోభాయాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. పాల్వంచలోని బొల్లోరుగూడెంలో ఉన్న శివమందిర్‌పాఠశాల నుంచి టీటీడీ కళ్యాణ మంటపం రోడ్, శాస్త్రీరోడ్, కిన్నెరసాని రోడ్ మీదుగా అంబేద్కర్ సెంటర్ వరకు అద్భుతమైనర శోభాయాత్ర జరిగింది. ఆకుల ఆనంద్, చిలుకూరి నాగేశ్వరరావు, లింబా నాయక్, భూక్యా మోహన్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజలు ప్రశాంతంగా న్యూ ఇయర్ వేడుకలు జరుపుకోవాలి

-న్యూసెన్స్ చేస్తే అరెస్టు చేసి జైలుకు పంపుతాం

-మణుగూరు డీఎస్పీ ఎస్వీ రాఘవేంద్రరావు

మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 31 : నూతన సంవత్సర వేడుకలు ప్రజలు ప్రశాంతంగా జరుపుకోవాలని మణుగూరు డీఎస్పీ ఎస్వీ రాఘవేంద్రరావు అన్నారు. ఆయన ఆదివారం విలేకరులతో మాట్లాడారు. ఎవరైనా నూతన సంవత్సరం వేడుకల్లో భాగంగా బహిరంగ ప్రదేశాల్లో రోడ్డుపై న్యూసెన్స్ చేసిన, ఈవ్ టీజింగ్‌కు పాల్పడిన వారిని చట్ట ప్రకారం వారిని అరెస్టు చేసి జైలుకు పంపుతామన్నారు. అర్ధరాత్రి తర్వాత ఎవరైనా రోడ్డు సంచరిస్తే చర్యలు ఉంటాయన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేస్తామని తల్లిదండ్రులు పిల్లలకు ముఖ్యంగా మైనర్లకు బైక్‌లు, కార్లు ఇవ్వవద్దన్నారు. ప్రతి ఒక్క తల్లిదండ్రులు పిల్లల విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అతివేగంగా వాహనాలు నడిపినా, ట్రిపుల్ రైడింగ్ చేసిన కేసులు నమోదు చేస్తామని, ఇందుకు ప్రత్యేకంగా బృందాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. న్యూ ఇయర్ ఈవెంట్లకు పోలీసు శాఖ అనుమతి లేదని ఎవరైనా నిబంధనలు ఉల్లంఘించి ప్రవర్తించిన వారిపై చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మణుగూరు సబ్ డివిజన్ పోలీసు శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా ప్రజలకు న్యూ ఇయర్ శుభాకాంక్షలు ఆయన తెలిపారు.

# ప్రజాపాలన సభల వద్ద కరోనా మాస్కులు పంపిణీ చేయాలి



పాల్వంచ, డిసెంబర్ 31 – ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రజాపాలన సభల వద్ద కరోనా మాస్కులు పంపిణీ చేయాలని డీసీఎంఎస్ వైస్ చైర్మన్, కాంగ్రెస్ నాయకుడు కొత్వాల శ్రీనివాసరావు వైద్యాధికారులను కోరారు. ఈ మేరకు ఆయన వికలాంగుల కాలనీ సభ వేదిక వదనద నుంచి డీఎంహెచ్‌వో శిరీషతో ఫోన్‌లో మాట్లాడారు. ప్రజాపాలన సభలకు వందలాది మంది ప్రజలు, లబ్దిదారులు హాజరవుతున్నారని, దేశంలో తిరిగి కరోనా ప్రబలుతున్న తరుణంలో ఒకే చోట అందరూ గుమికూడటం వల్ల కరోనా వ్యాధి ఇతరులకు వ్యాప్తి చెందే ప్రమాదం ఉందన్నారు. సెంటర్ల వద్ద విధిగా మాస్కులు, శానిటైజర్లు వాడాలన్నారు.


# ఘనంగా నాయగనాయ పశుర కార్యక్రమం



పాల్వంచ, డిసెంబర్ 31 – ప్రభాతవార్త: పాల్వంచలోని శ్రీరామాలయ భజన మందిరంలో ఆలయ వేద పండితులు గోపాలకృష్ణమాచార్యులు ఆధ్వర్యంలో ధనుర్మాస ఉత్సవంలో భాగంగా నాయగ నాయ పశురం ఉత్సవాన్ని నిర్వహించారు. ఉదయం 5 గంటల నుంచే గోపికలతో కూడి గోదాదేవి కృష్ణమందిరమున ఉన్నటువంటి మందిర ద్వారమునకు, భక్తులకు పసుపు, కుంకుమ, గంధం, అక్షతలు, పుష్పలతో పూజించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో రజినికుమారి, చలువాది ప్రకాష్, బచ్చు హరీష, నాగ, తేజ, నిర్మల, స్రవంతి, భారతి తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం అందజేసిన ఎమ్మెల్యే పాయం

అశ్వాపురం, డిసెంబర్ 31, ప్రభాతవార్త.



ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ గతనెల ఎన్నికల ప్రచారంలో భాగంగా మణుగూరులో నిర్వహించిన రోడ్ షోలో పాల్గొనేందుకు వెళ్తున్న ట్రాక్టర్ ప్రమాదవశాత్తు కళ్యాణపురం వద్ద ట్రక్కు బోల్తాపడిన ఘటనలో జగ్గారంకు చెందిన సోడె వెంకటేశ్వర్లు మృతిచెందగా 17మందికి గాయాలయ్యాయి. ప్రమాదం జరిగిన వెంటనే క్షతగాత్రులను భద్రాచలం తరలించి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సహకారంతో మెరుగైన వైద్యసేవలు అందించారు. శనివారం సాయంత్రం పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ప్రమాదబాధితులను పరామర్శించి మృతుడి కుటుంబానికి 5లక్షల రూపాయలు గాయపడిన వారికి 4లక్షల రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా డిసిసిబి డైరెక్టర్ తుళ్ళూరి బ్రహ్మయ్య ఎంపీపీ ముత్తినేని సుజాత జగ్గారం ఉపసర్పంచ్ ఆవుల వెంకటేశ్వర్లు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ముత్తినేని శ్రీనివాసరావు మాదినేని రాంబాబు బొబ్బల నాగేశ్వరరావు పొడియం అనిల్‌కుమార్ వలబోజు మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# నయాజోష్‌తో 'చే' యూతనిస్తాం...!

## కొత్త ఏడాదిలో అర్హులందరికీ 6గ్యారంటీలు

## రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**ఖమ్మం,డిసెంబర్ 31, ప్రభాతవార్త ః**
తెలంగాణలోని ప్రతి మహిళా మహాలక్ష్మిగా ఉండాలని... రైతన్నలందరికీ భరోసా ఇవ్వాలని... గృహాలన్నీ 'జ్యోతి'తో వెలగాలని ప్రతీ కుటుంబానికి సొంతింటి కల నెరవేర్చాలని.... అంతర్జాతీయ స్థాయిలో విద్యారంగం వికసించాలని, ఆరోగ్య ధీమా దక్కాలని, వృద్దులు, వికలాంగులు, వితంతువులందరికీ 'చే' యూతనివ్వాలనే సంకల్పంతో కాంగ్రెష్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6గ్యారంటీలు నయా జోష్‌తో అర్హులందరికి చేర్చేందుకు సిద్దంగా ఉన్నామని రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఆదివారం పేర్కొన్నారు. తెలంగాణ ప్రజలందరికి 2024నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ ఓ ప్రకటన విడుదల చేశారు. అర్హులెవ్వరూ ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే పనిలేకుండా పథకాలన్నీ వారి చెంతకే చేరేలా పారదర్శకపాలనను అందిస్తామని హామీ ఇచ్చారు. నూతన ఏడాదిల ప్రతి ఒక్కరి మోములో చిరునవ్వు చూడాలనేదే కాంగ్రెస్ లక్ష్యమని పేర్కొన్నారు.

# హోరాహోరీగా నెహ్రూకప్ క్రికెట్ పోటీలు

**భద్రాచలం అర్భన్, ప్రభాతవార్త :**
భద్రాచలం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడామైదానంలో జరుగుతున్న నెహ్రూ కప్ తాళ్ళూరి భారతీదేవి స్మారక అంతరాష్ట్ర క్రికెట్ టోర్నమెంట్‌లో క్రికెట్ పోటీలు హోరా హోరీగా సాగుతున్నాయి. ఆరవ రోజైన ఆదివారం చందు లెవెన్, సన్‌స్టార్ జట్లు గెలుపొందాయి. ముందుగా బ్యాటింగ్ చేసిన సన్‌స్టార్ జట్టు నిర్ణీత 16 ఓటర్లలో తిమ్మిది వికెట్లు కోల్పోయి 122 పరుగులు సాధించారు. ఈ జట్టులోని కారం ఉదయ్‌కిరణ్ 15 బంతుల్లో 25 పరుగులు, సతీష్ 11 బంతుల్లో 18 పరుగులు సాధించారు. 123 పరుగుల







విజయలక్ష్యంతో బ్యాటింగ్ ప్రారంభించిన బ్రాండ్ డాట్ పాల్వంచ జట్టు 90 పరుగులు చేసి ఓటమి పాలయ్యారు. ఈ మ్యాచ్‌లో సతీష్‌కు మ్యాన్‌ఆఫ్ ది మ్యాచ్ అవార్డును ప్రముఖ వ్యాపారవేత్త కటుకూరి ప్రభాకర్ గుప్తా అందజేశారు.
మధ్యాహ్నం జరిగిన రంఎడవ మ్యాచ్‌లో పోలీసు లెవెల్ జట్టుపై చందు లెమన్ భద్రాచలం జట్టు గెలుపొందింది. ఉత్కంఠ భరితంగా సాగిన ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన చందు లెవెన్ భద్రాచలం జట్టు నిర్ణీత 18 ఓటర్లలో ఆరు వికెట్లు కోల్పోయి 147 పరుగులు సాధించారు. ఈ చెట్టులోని శివనాయక్ 20 బంతుల్లో 25 పరుగులు సాధించారు. 148 పరుగుల విజయలక్ష్యంతో బ్యాటింగ్ ప్రారంభించిన పోలీసు లెవెన్ జట్టు రెండు బంతులు మిగిలి ఉండగా 143 పరుగులకు అంతా అవుట్ అయ్యారు. ఈ జట్టులోని జీ.వినోద్ మూడు సిక్స్‌లు, ఐదు ఫోర్‌లు సాయంతో 23 బంతుల్లో 48 పరుగులు, ఎన్.రుద్ర 35 బంతుల్లో 33 పరుగులు సాధించగా, చందు లెవెన్ భద్రాచలం జట్టు బౌలర్ సన్నీ మూడు ఓవర్లలో 25 పరుగులు ఇచ్చి మూడు వికెట్లు తీయడంతో అతనిని మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు వరించింది. ఈ అవార్డును భద్రాచలం ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.రామకృష్ణ, సీనియర్ పాత్రికేయులు బీ.వీ.రమణారెడ్డి చేతులమీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ కప్ వ్యవస్థాపకులు తోటమళ్ళ బాలయోగి, ప్రధాన కార్యదర్శి మడిపల్లి నాగార్జున, కన్వీనర్ ఎస్.కే.సలీం, ఆర్గనైజింగ్ సెక్రటరిలు గుమ్ములూరి శ్రీనివాసరావు, బాలమురళీకృష్ణ, కోశాధికారి కుంచాల సదానందం(సిద్దు), గౌరవ సలహాదారులు ఎస్కే అజీం, కుంచాల రాజారాం, సహాయ కార్యదర్శులు న్యాయవాది పామరాజు తిరుమలరావు, చందు, పాషా, లల్లూ, రామకృష్ణ, ప్రసాద్. ఏ.భిక్షంరావు తదితరులు పాల్గొన్నారు.

## వైద్యశిబిరాలు సద్వినియోగం చేసుకోవాలి

### వైద్యులు అనిల్ కుమార్

**పినపాక, డిసెంబర్ 31, ప్రభాతవార్త**
పేదలకు వైద్యం ఉచితంగా అందించే ఉద్దేశంతో మారుమూల పల్లెలకు కూడా ప్రభుత్వ వైద్యుల చేత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి వైద్యసేవలు అందించడం జరుగుతుందని పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు అనిల్ కుమార్ కోరారు. మండల పరిధిలోని సుభాష్ చంద్ర నగర్ వలస గుత్తి కోయ గ్రామంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. గ్రామంలో రోగులకు వైద్యపరీక్షలు నిర్వహించి అనారోగ్యంతో బాధ పడుతున్న వారికి మందులు అందజేశారు. అనంతరం వైద్యులు అనిల్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ నివాసం పరిసరాలను



పరిశుభ్రతతో ఉంచుకుంటూ వ్యక్తిగత ఆరోగ్య జాగ్రత్తలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. రాజా, మానేశ్వరి, నాగార్జున్, సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.







## సర్వజ్ఞలో నూతన సంవత్సర వేడుకలు

**ఖమ్మం విద్యావిభాగం,డిసెంబర్ 31, ప్రభాతవార్త ః**
నగరంలోని వీడీయోస్ కాలనీలో గల సర్వజ్ఞ పాఠశాలలో నూతన సంవత్సర స్వాగత వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ ఆర్వీ నాగేంద్రకుమార్, నీలిమలు ప్రారంభించారు. అనంతరం వారు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.... గ్రెగోరియన్ క్యాలెండర్ జులియన్ క్యాలెండర్ ప్రకారం ప్రతి సంవత్సరం జనవరి 1న నూతన సంవత్సరం జరుపుకుంటారని, ఈ నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరూ తమ జీవితంలో ఒక మంచి అలవాటుని నేర్చుకోవాలని సూచించారు. గడిచిన ప్రతి సంవత్సరం అనేక కొత్త పాఠాలను నేర్పుతుందని, నూతన సంవత్సరంలో విజయ శిఖరాలను చేరుకోవాలంటే మంచి ఆలోచనలు, ఆహారపు అలవాట్లు, క్రమశిక్షణ, సమయపాలన, అధ్యయనం, ఇంగితజ్ఞానం వంటి సద్గుణాలను అలవరుచుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్స్, ఉపాద్యాయని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్యాస్ వినియోగదారులు ఆందోళన అవసరం లేదు

### ఈ కేవైసి నిరంతర ప్రక్రియ

**ఖమ్మం, డిసెంబర్ 31, ప్రభాతవార్త ః**
జిల్లాలోని ఎల్‌పిజీ వినియోగదారులు ఎల్‌పిజి కనెక్షన్‌కు సంబందించి ఈ కెవైసి నమోదుకు చివరి తేది అంటూ ఏమి లేదు. ఇది ఒక నిరంతర ప్రక్రియ, అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించబోవు మహాలక్ష్మీ పథకం ద్వారా రూ. 500లకే సిలిండర్‌కు ఈ కెవైసి నమోదుకు ఎటువంటి సంబందం లేదని జిల్లా ఫౌర సరఫరాల అధికారి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్యాస్ వినియోగదారులు ఈ కెవైసి నమోదు విషయంలో ఎటువంటి అపోహలకు లోను అవ్వకుండా ఆందోళన చెంద్దవద్దని తెలిపారు.

## కళాకారుడి కుటుంబ సభ్యులను పరామర్శించిన డీపీఆర్‌వో

**కొత్తగూడెం, డిసెంబర్ 31 – ప్రభాతవార్త:**



సింగభూపాలెం గ్రామంలో ఇటీవల మరణించిన బుర్రకథ కళాకారుడు గోరింట్ల ధర్మారావు కుటుంబ సభ్యులను ఆదివారం డీపీఆర్‌వో శీలం ఎనివాస్, విశ్రాంత ప్రిన్సిపాల్ బత్తుల కృష్ణయ్య, రామచంద్ర డిగ్రీ కాలేజీ కామర్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ వెంకట్, జర్నలిస్టు దేవనపల్లి రమేష్‌లు పరామర్శించారు. ధర్మరాజుకు ఘనంగా నివాళులర్పించారు. కుటుంబ సభ్యులు సుగుణారావు, సాంబశివరావు, సురేష్‌బాబులు పాల్గొన్నారు.

## సహజమార్గ గురుపరంపర



అశ్వాపురం,డిసెంబర్31,(ప్రభాతవార్త.

రామచంద్రమిషన్ ఆధ్వర్యంలో మొండికుంటలోని హార్ట్‌ఫుల్‌నెస్ ధ్యానకేంద్రంలో ఆదివారం ఏర్పాటుచేసిన దాజీ కమలేష్ పటేల్ 2024నూతన సంవత్సర సహజమార్గ గురుపరంపర సందేశాన్ని బ్రదర్స్ సిస్టర్స్ ఎంతో ఆసక్తిగా ఆలకించారు.ధ్యానంతో ఎంతటి వత్తిడినైనా అధికమించ వచ్చని మానవుని ప్రశాంత జీవనానికి రామచంద్రమిషన్, హార్ట్‌ఫుల్‌నెస్ ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమాలు ఎంతగానో తోడ్పడుతున్నాయని ధ్యానకేంద్రం నిర్వాహకులు తెలిపారు. మొండికుంటలోని ధ్యానకేంద్రంలో ప్రతి బుధ ఆదివారం నిర్వహించే కార్యక్రమానికి బ్రదర్స్ సిస్టర్స్ సంఖ్య పెరుగుతున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ధ్యాన కేంద్రం మేనేజర్ కొడెం సాంబయ్య కమిటిసభ్యులు కమటం అంజయ్య పి గోవర్ధన్ బోలుకొండ అంతయ్య ట్రైనర్ వరలక్ష్మి బ్రదర్స్ సిస్టర్స్ పాల్గొన్నారు.

## తాళ్లపాయలో ఉచిత వైద్యశిబిరం



ములకలపల్లి, డిసెంబర్ 31 (ప్రభాతవార్త :

మండల పరిధిలోని తాళ్లపాయ పంచాయతీలోని గొత్తికోయల నివాస ప్రాంతంలో ఆదివారం లయన్స్‌క్లబ్ ఆఫ్ పాల్వంచ కిన్నెరసాని ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం జరిగింది. క్లబ్ అధ్యక్షుడు కేదారేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన శిబిరంలో వైద్యులు సత్యనారాయణ గొత్తికోయలకు బీపీ, షుగర్ ఇతర వ్యాధులకు సంబంధించి వైద్యపరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు మాట్లాడుతూ క్లబ్ ఆధ్వర్యంలో మారుమూల ప్రాంతాల్లో సైతం సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. ఈ శిబిరంలో క్లబ్ కార్యదర్శి రేపాక ప్రసాదరావు, క్లబ్ సభ్యులు తిరుపతిరెడ్డి, అనుమల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## రైతుల రుణాల మంజూరులో రైతులకు తిప్పలు



ములకలపల్లి, డిసెంబర్ 31 (ప్రభాతవార్త :

పంట రుణాలను మంజూరు చేయాలంటే ఎస్‌బీఐ ఇన్సూరెన్స్ తప్పకుండా చేయాలని ఆంక్షలు విధిస్తూ బ్యాంకు అధికారులు రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని తెలంగాణ రైతుసంఘం మండల కార్యదర్శి వూకంటి రవికుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం ములకలపల్లిలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ మండలంలో ఉన్న బ్యాంకు అధికారులు కొందరు మధ్యవర్తుల ద్వారా రైతులకు రుణాలు మంజూరు చేయాలంటే తప్పనిసరిగా ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్ చేయాలని, లేనిపక్షంలో రైతులకు రుణాలు ఇచ్చేదిలేదంటూ రైతుల నుంచి వేలకు వేలరూపాయలు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. ఈ బలవంతపు వసూళ్లను మానుకోవాలని హెచ్చరించారు. అర్హులందరికీ పంట రుణాలు ఇవ్వాలని, రుణమాఫీ చేసి కొత్తగా రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నాయకులు గద్దం వెంకటేశ్వర్లు, సుజాత, రాజకుమారి, సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

## కల్వకుంట్ల కవితను కలిసిన టీబీజీకేఎస్ నాయకులు



మణుగూరు, (ప్రభాతవార్త, డిసెంబర్ 31 :

తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం(టీబీజీకేఎస్) రాష్ట్ర గౌరవ అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను మణుగూరు ఏరియా టీబీజీకేఎస్ బ్రాంచి ఉపాధ్యక్షులు వి.ప్రభాకర్‌రావు ఆధ్వర్యంలో బ్రాంచి నాయకులు కలిసినట్లు ఆదివారం తెలిపారు. ఇటీవల జరిగిన గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఏరియాలో టీబీజీకేఎస్‌కు అత్యధిక ఓట్లు 728 ఓట్లు రావడంపట్ల బ్రాంచి ఉపాధ్యక్షులు వి.ప్రభాకర్‌రావుకు అభినందనలు తెలిపారు. ఈ నెల మొదటి, రెండో వారంలో కోల్ బెల్టు ఏరియాలో బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పర్యటన ఉంటుందని ఆ సమయంలోనే సెంట్రల్ కమిటీ నాయకత్వం ప్రకటన చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్రాంచి నాయకులు అబ్దుల్ రవూఫ్, వీరభద్రయ్య, వర్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు న్యూ ఇయర్ శుభాకాంక్షలు -పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

మణుగూరు, (ప్రభాతవార్త, డిసెంబర్ 31 :



నూతన సంవత్సరంలో పినపాక నియోజకవర్గ ప్రజల జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని ఆకాంక్షిస్తూ పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ప్రజలకు న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలిపారు. ఆయన ఆదివారం విలేకరులతో మాట్లాడారు. 2024 సంవత్సరంలో సీఎం ఎనుముల రేవంత్‌రెడ్డి, మంత్రుల సహకారంతో పినపాక నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. అన్ని మండలాల్లో ప్రజాపాలనలో భాగంగా ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతోపాటు ప్రజాసమస్యల పరిష్కారమే ప్రధాన ధ్యేయంగా కృషి చేస్తానని అన్నారు. ప్రజలు న్యూ ఇయర్ వేడుకలు సంతోషంగా జరుపుకోవాలన్నారు. అందరం కొత్త ఏడాదిలోకి అడుగుపెడుతున్న సందర్భంగా ఈ కొత్త సంవత్సరం సంతోషాన్ని ఆకాంక్షిస్తూ నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు.

## పినపాక ఎమ్మెల్యే పాయంకు సన్మానం



మణుగూరు, (ప్రభాతవార్త, డిసెంబర్ 31 :

పినపాక శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లును ఆదివారం మణుగూరులో ఆదివాసీ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్, తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షులు ఈసం సుధాకర్ ఆధ్వర్యంలో ఆదివాసీ నాయకులు కలిసి పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ రాష్ట్ర కార్యదర్శి పడిగ నాగేశ్వరరావు, మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు బొల్లి సారయ్య, ఆదివాసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు వజ్జ ప్రవీన్, ఎట్టి వెంకన్న, పడిగ సమ్మయ్య, యాలం రమేష్ తదితరులు పాల్గొన్నారు.






## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



పినపాక, డిసెంబర్ 31, (ప్రభాతవార్త

మండల పరిధిలోని మల్లారం గ్రామానికి చెందిన షేక్‌పాషా ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ మండలాధ్యక్షులు గొడిశాల రామనాథం మృతుడి కుటుంబ సభ్యుల్ని కలిసి పరామర్శించారు. జిల్లా డిసిసి అధ్యక్షులు, భద్రాచలం మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్య, స్థానిక శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు మృతుని కుటుంబ సభ్యులకు బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు కొమరం వెంకటేశ్వర్లు, జాడి రాంబాబు, పడిగ నర్సింహారావు, (బద్రి) ఆవిష్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైద్యశిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



పినపాక, డిసెంబర్ 31, (ప్రభాతవార్త

పేదలకు వైద్యం ఉచితంగా అందించే ఉద్దేశంతో మారుమూల పల్లెలకు కూడా ప్రభుత్వ వైద్యుల చేత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి వైద్యసేవలు అందించడం జరుగుతుందని పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు అనిల్ కుమార్ కోరారు. మండల పరిధిలోని సుభాష్ చంద్ర నగర్ వలస గుత్తి కోయ గ్రామంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. గ్రామంలో రోగులకు వైద్యపరీక్షలు నిర్వహించి అనారోగ్యంతో బాధ పడుతున్న వారికి మందులు అందజేశారు. అనంతరం వైద్యులు అనిల్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ నివాసం పరిసరాలను పరిశుభ్రతతో ఉంచుకుంటూ వ్యక్తిగత ఆరోగ్య జాగ్రత్తలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. రాజా, మానేశ్వరి, నాగార్జున్, పాల్గొన్నారు.

## పాయం తుక్కూరిని సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



అశ్వాపురం,డిసెంబర్31,(ప్రభాతవార్త.

పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లును ఉమ్మడి ఖమ్మం జిల్లా డిసిసిబి డైరెక్టర్ తుక్కూరి బ్రహ్మయ్యను ఆదివారం మండల చవిటిగూడెం కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించారు.ఎన్నికలలో అత్యధిక మెజారిటీతో గెలిచిన పాయంను గెలుపుకు అహర్నిశలు శ్రమించిన బ్రహ్మయ్యను శాలువాతో ఘనంగా సన్మానించి వారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ వైస్ఎంపీపీ భూతం వెంకటేశ్వర్లు తాడబోయిన వెంకటేశ్వర్లు వలబోజు మురళీకృష్ణ అక్కినపల్లి రమేష్ మల్లెం కరణ్‌కుమార్ గొలుసుల రామయ్య నక్కనబోయిన శ్రీను దాసరి బిక్షమయ్య కొర్లకుంట శ్రీను నూకల లింగయ్య బుర్ర ఉప్పయ్య దొంతనరపు విజయ్ కదారి రాకేష్ బడేటి ప్రవీణ్ మహేష్ పాల్గొన్నారు.

# రాష్ట్రంలో ప్రజా పాలన మొదలైంది

## -జాతీయ కాంగ్రెస్ ఆదివాసి వైస్‌చైర్మన్, రాష్ట్ర చైర్మన్ బెల్లయ్యనాయక్



*మహబూబాబాద్, ప్రభాతవార్త ప్రతినిధి, మహబూబాబాద్,డిసెంబర్31,ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్రంలో ప్రజాపాలన మొదలైందని 25రోజుల్లోనే ప్రజాస్వామ్యం అంటే ఎంటో చూపించామని వందరోజుల్లో ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని జాతీయ కాంగ్రెస్ ఆదివాసి వైస్‌చైర్మన్, తెలంగాణ రాష్ట్ర ఆదివాసి చైర్మన్ తేజావత్ బెల్లయ్యనాయక్ అన్నారు. ఆదివారం మహబూబాబాద్‌లోని తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఖజానా మొత్తం దొంగలు ఎత్తుకుపోయినట్లు బిఆర్ఎస్ నాయకులు ఎత్తుకుపోయారని విమర్శించారు. గత పదేళ్లలో బిఆర్ఎస్ నాయకులు చేసిన అరాచకాలు, దోపిడిలను బయటపెట్టి అభివృద్ధితో ముందుకు పోతామన్నారు. 10సంవత్సరాల కాలంలో ఏ ఒక్కరికి కూడా రేషన్‌కార్డు అందివ్వలేదని మండిపడ్డాడు. ప్రజలను తప్పిదారి పట్టించేందుకు బిఆర్ఎస్ కుట్ర చేస్తుందని కేసిఆర్‌పాలనలో అమరుల ఆకాంక్షలు నెరవేరలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామిల అమలుకు గ్రామస్థాయిలో కార్యాచరణ రూపొందిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ప్రాణత్యాగం చేసిన వారి ఆకాంక్షలు నెరవేరుస్తామన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణలో 17లోక్‌సభ స్థానాలను పక్కాగా గెల్చుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో ఎస్టిసెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ గుగులోతు వెంకట్‌నాయక్, మాజీ జెడ్పిటిసి జిన్నారెడ్డి వెంకటేశ్వర్లు, ఎస్సిసెల్ రాష్ట్ర నాయకులు తిప్పర్తి శ్రీధర్, బోడ రవినాయక్, ఒబిసి మండల అధ్యక్షుడు ఐలయ్య, జిల్లా ఉపాధ్యక్షులు మేకల శివయాదవ్, దేవ్‌సింగ్, పరుశురాం, యుగేందర్, రామచంద్రు తదితరులు పాల్గొన్నారు.

## సమాజ సేవకు కృషిచేయడం అభినందనీయం




*గార్ల, డిసెంబర్31 ప్రభాతవార్త:*

నిరుపేదలకు చేయూతను అందించాలనే లక్ష్యంగా గండి సీతారాంగౌడ్, గీత దంపతులు జస్టఫర్ లివింగ్ సొసైటీ అనే సంస్థను స్థాపించి గత కొన్నిసంవత్సరాలుగా సమాజసేవకు అంకితం కావడం అభినందనీయమని ఎస్సై ఎన్.జీనత్‌కుమార్, ప్రభుత్వ ఆసుపత్రి వైద్యాధికారి డాక్టర్ రాజ్‌కుమార్ జాదవ్, సొసైటి చైర్మన్ వడ్లమూడి దుర్గప్రసాద్, ముల్కనూరు ఎంపిటిసి మాళోత్ వెంకట్‌లాల్, సొసైటి వైస్‌చైర్మన్ గంగావత్ లక్ష్మణ్‌నాయక్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని కస్తూరిబాగాంధి బాలికల పాఠశాలలో సంస్థ వ్యవస్థాపకులు గండి సీతారాములు గీత ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎస్సై ముఖ్య అతిధిగా పాల్గొని వారితో కలిసి విద్యార్థినీలకు ప్యాడులు, నోట్‌బుక్స్, పెన్నులను పంపిణి చేశారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతు చదువుకు పేదరికం అడ్డుకాదని కష్టమైన ఇష్టంగా చేసుకొని పట్టుదలతో చదువుకొని ఉన్నత స్థాయిలో నిలవాలని సూచించారు. సమాజ సేవలో తమవంతు కృషి చేస్తున్న దాతలను ఆదర్శంగా తీసుకొని భవిష్యత్‌లో సమాజసేవలో విధిగా భాగస్వాములై పలువురికి ఆదర్శంగా నిలవాలన్నారు. అనంతరం సంస్థ వ్యవస్థాపకులు గండి సీతారాములు గీత దంపతులు అతిధులను శాలువాలతో ఘనంగా సన్మానించి నూతన సంవత్సర కేక్‌ను కట్‌చేసి ముందస్తుగా శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో విధులు నిర్వర్తించి బదిలిపై వెళ్ళిన ఎస్సై బాణోత్ వెంకన్న, కాంగ్రేస్‌పార్టి జిల్లా నాయకులు గుండా వెంకటరెడ్డి, సిపిఎం మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్, జవ్వాజి శ్రీనివాస్, కస్తూరిబా పాఠశాల ప్రత్యేక అధికారిణి ఉషారాణి, ఉపాద్యాయులు, విదార్థినీలు, తదితరులున్నారు.

## సంక్షోభం నుండి.. సంక్షేమ బాట పుస్తకావిష్కరణ



*మహబూబాబాద్ రూరల్, ,ప్రభాతవార్త*

సామాజిక సమస్యలపై నిరంతరం పోరాడుతూ విమర్శనాత్మక దృష్టితో రచనలు చేసేవారే నేడు ఉత్తమ కవులు, రచయితలుగా గుర్తింపు పొందుతారని అటువంటి రచయితలకే సమాజంలో గుర్తింపు, గౌరవం లభిస్తుందని డాక్టర్ డోలి సత్యనారాయణ అన్నారు. ఆదివారం బహుజన సాహిత్య వేధిక ఆధ్వర్యంలో స్థానిక నలంద డిగ్రీ కళాశాలలో సంక్షోభం నుండి.. సంక్షేమ బాట పుస్తకాన్ని ఆయన ఆవిష్కరించారు. సయ్యద్ ఖుర్షిద్ అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ సామాజిక చైతన్యం తో కూడిన రచనలు, గత నాలుగు దశాబ్ధాలుగా చేస్తున్న రచయిత కోమాకుల సీతారాములు అన్నారు. నేడు సామాజిక బాధ్యత కలిగిన రచనలు చేయాల్సిన అవసరముందని అటువంటి రచనలు చేస్తున్న సీతారాములు అభినందనీయుడని అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు వీరన్న, మద్దెర్ల రమేష్, కొమిరె వెంకన్న, వెంకట్రాంనర్సయ్య, బండారు శ్రీనివాసరావు, వెంకన్న, నాగేశ్వర్‌రావు, నవాబ్, ఇమామ్, రాజు, రాజేందర్, రహీముద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యంగ వ్యవస్థలను ధ్వంసం చేస్తున్న బిజెపి

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్,డిసెంబర్31,ప్రభాతవార్త*

కేంద్రంలో బిజెపి ప్రభుత్వం రాజ్యాంగ వ్యవస్థలను ధ్వంసం చేసిందని సిపియం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ విమర్శించారు. ఆదివారం ఇస్లావత్ జోగియా అధ్యక్షతన జరిగిన మండల పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశ సమైక్యత, సమగ్రతను కాపాడడమే తమ ధ్యేయమన్నారు. దేశాన్ని, రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు వామపక్ష, ప్రజాతంత్ర, లౌకిక శక్తులన్ని ఏకం కావాలని పిలుపునిచ్చారు. మనోన్యాద ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని కోరారు.




## ఏజీఎం శ్రీనివాసకు ఘన సన్మానం



*ఇల్లందు,అర్బన్,డిసెంబర్31, ప్రబాతవార్త:*

ఇల్లందు ఏరియాలో ఏజీఎంగా పనిచేసి పదవీ విరమణ పొందిన పంజాల శ్రీనివాసు దంపతులను జీఎం కార్యాలయంలో జీఎం జాన్‌ఆనంద్,జీఎంకార్యాలయ సిబ్బంది వారిని ఆదివారం ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగ జీఎం మాట్లాడుతూ, శ్రీనివాసు వివిధ హోదాల్లో వివిధ ఏరియాల్లోపనిచేసిన అయన నేడు ఏజీఎం స్థాయికి ఎదిగి పదవీ విరమణ పొందటం అభినందననియమన్నారు.అయన శేష జీవితం సుఖ,శాంతులతో,ఆయు,ఆరోగ్యాలతోనిండు నూరేళ్ళు జీవించాలని అ భవంతున్న ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.అనంతరం జీఎం కార్యాలయం అధికారులు,సిబ్బంది సైతం అయనను పూలమాలు,శాలువాలతో ఘనంగ సత్కరించారు.ఈ కార్యాక్రమంలో అదికారులు మల్లారపు మల్లయ్య,గిరిధర్‌రావు,బొల్లం వెంకటేశ్వర్లు,విజయశేఖర్‌బాబు,జీవి మోహన్‌రావు,అంజిరెడ్డి,దిలీప్‌కుమార్, క్రిష్టఫర్, ధనుంజయ్‌రెడ్డి, శివకుమార్ తదితరులు పాలల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన హరిహరక్షేత్రాలయ చైర్మన్ కృష్ణ



*ఇల్లందు,అర్బన్,డిసెంబర్31, ప్రబాతవార్త:*

పట్టణంలోని జేకే కాలనీ వద్ద ఉన్న హరిహరక్షేత్రాలయ చైర్మన్ కృష్ణ లోథ్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు దొడ్డా డానియల్ నేతృత్వంలో ఎమ్మెల్యేకోరం కనకయ్య సమక్షంలో ఆదివారం కాంగ్రెస్‌లో చేరారు.ఈ సందర్భంగ అయనకు కాంగ్రెస్ కండువా కప్పి అహ్వానించారు.భవిష్యత్‌లో కాంగ్రెస్‌పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తా అన్నారు.

## వీరభద్రస్వామిని దర్శించుకున్న బెల్లయ్యనాయక్

*కురవి,డిసెంబర్31,ప్రభాతవార్త*



ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని మొక్కుకున్న జాతీయ కాంగ్రెస్ ఆదివాసి వైస్‌చైర్మన్, రాష్ట్ర చైర్మన్ తేజావత్ బెల్లయ్యనాయక్ ఆదివారం కుటుంబ సమేతంగా ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం మహబూబాబాద్‌లోని అనంతాద్రి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమంలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. త్వరలో భద్రాచలం సీతారామచంద్ర స్వామిని, ములుగు సమ్మక్క సారలమ్మలకు కూడా మొక్కులు చెల్లిస్తానని తెలిపారు. ఆయ వెంట ఎస్టిసెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ గుగులోతు వెంకట్‌నాయక్, మాజీ జెడ్పిటిసి సభ్యులు జిన్నారెడ్డి వెంకటేశ్వర్లు, బోడ రవినాయక్, యుగందర్‌రెడ్డి, దేవ్‌సింగ్, అజ్మీర రవినాయక్, మంగిలాల్‌నాయక్ తదితరులు ఉన్నారు.

# పేటలో న్యూఇయర్ స్వాగత వేడుకలు





## ఆకర్షణీయంగా రంగవల్లులను సిద్ధం చేస్తున్న మహిళలు

*అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త*

2024 నూతన సంవత్సరానికి స్వాగతం పలికేందుకు గాను ఇంటిముందు ముగ్గులు వేస్తూ మహిళలు సందడి చేశారు. మండల కేంద్రం అశ్వారావుపేటతో పాటు మండలంలోని ఆదివారం నూతన ఏడాది స్వాగత సందడి నెలకొంది. పట్టణంలోని ప్రధాన సెంటర్‌లో ప్రత్యేక టెంట్‌లను ఏర్పాటు చేసి మిఠాయిలు, రంగవల్లులను విక్రయించారు. అంతే కాకుండా రెస్టారెంట్‌లు, హోటల్స్‌తో పాటు ప్రత్యేకంగా కొందరు పలు రకాల ఆఫర్‌లను ప్రకటిస్తూ బిర్యానీలు అమ్మడం జరిగింది. మద్యాం దుకాణాల వద్ద మద్యం ప్రియులతో రద్దీ నెలకొంది. మహిళలు గృహ సముదాయాల వద్ద, దుకాణాల వద్ద, పాఠశాలల వద్ద నూతన ఏడాదికి స్వాగతం పలికేందుకు గాను దుకాణాల వద్ద పలు రకాల రంగులను కొనుగోలు చేశారు. మహిళలు, చిన్నారులు, యువతులు గృహాల ముందు ఆకర్షణీయమైన ముగ్గులు వేస్తూ నూతన సంవత్సరానికి స్వాగతం పలికేందుకు సిద్ధం అయ్యారు. కాగా పోలీస్ శాఖ న్యూఇయర్ వేడుకలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకునేందుకు గాను పలు ఆంక్షలను విధించగా రాత్రి నుండి పలు ప్రాంతాల్లో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలను షురూ చేసింది.

# పేటలో అయోధ్య శ్రీరామ పూజిత అక్షింతల వితరణ





## శోభాయమానంగా శోభాయాత్ర

*అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త*

శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్రం నుండి వచ్చిన అయోధ్య శ్రీరాముని పూజిత అక్షింతల వితరణ కార్యక్రమం ఆదివారం అశ్వారావుపేటలో ఘనంగా జరిగింది. స్థానిక శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో హిందుబంధువుల ఆధ్వర్యంలో అయోధ్య నుండి వచ్చిన అక్షింతలను కలశాలలో కలిపి పూజా కార్యక్రమాలు జరిపారు. కాగా వీటిని మండలంలోని పలు గ్రామాలకు చెందిన భక్తులకు వితరణగా అందజేశారు. దీంతో ఆలయంలో జై శ్రీరామ్ జై శ్రీరామ్ అంటూ రామ నామ నినాదాలతో ఆలయం మారుమ్రోగింది. వక్తలు అయోధ్య రామ మందిర ప్రారంభ విశిష్టతలను, అక్షింతల విశిష్టతలను తెలియజేశారు. అనంతరం రామపూజిత అక్షింతలతో అశ్వారా వుపేటలో నిర్వహించిన శోభాయాత్ర శోభాయమానంగా జరిగింది. ఈ అక్షింతలను నేటి నుండి అనగా జనవరి 1వ తేదీ నుండి ప్రతీ ఇంటికి అందజేయనున్నట్లు తెలిపారు. హిందు బంధువులకు అయోధ్య రామాలయ ప్రారంభోత్సవ ఆహ్వానం, స్వామి వారి పటం, అక్షింతలను అందజేయనున్నారు.

# ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఎస్ఐ శ్రీధర్

ఓదెల, ప్రభాత వార్త:



సదాశయ ఫౌండేషన్ గత 15 సంవత్సరాలుగా అవయవ, శరీర, నేత్రదానాలతో పాటు ఇతర అనేక సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్న క్రమంలో ఆదివారం సదాశయ ఫౌండేషన్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ భీష్మాచారి ఆధ్వర్యంలో ఓదెల రామాలయం లో ఉదయం 10 గంటల నుండి పిల్లల, నవజాత శిశువుల ప్రత్యేక నిపుణులు డాక్టర్ జి. ప్రవీణ్ (ఎంబిబిఎస్ గాంధీ) ఎండి, (పిడియాట్రిక్) ఏఎమ్‌సి, పిజిపిఎన (బూస్టమ్ యూనివర్సిటీ) శ్రీకృష్ణ పిల్లల హస్పటల్ జమ్మికుంట వారి సహకారంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఇందులో అవసరమైన మందులను ఉచితంగా ఇచ్చి రక్త పరీక్షలు చేశారు. ఈ ఉచిత వైద్య శిబిరం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన పోత్కపల్లి ఎస్ఐ శ్రీధర్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడుతూ..... ఓదెలలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసిన శ్రీకృష్ణ పిల్లల హస్పటల్ డాక్టర్ జి. ప్రవీణ్ బృందానికి అవయవ శరీర నేత్రదానంతో పాటు పర్యావరణ పరిరక్షణ ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్న సదాశయ ఫౌండేషన్ ఓదెల డాక్టర్ భీష్మాచారి బృందానికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, ఉప సర్పంచ్ కుమార్, అర్ఎంపి అధ్యక్షులు తిరుపతి, కో ఆప్షన్ సభ్యులు డాక్టర్ సతీష్, సదాశయ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు శ్రావణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, బసంత నగర్ ప్రతినిధి కనకయ్య, ఓదెల ప్రతినిధులు డాక్టర్ వెంకటేశ్వర్లు, డాక్టర్ వేణు, బి. సంతోష్, కె. మల్లేశం, కె. వెంకటేశ్వర్లు, కె. ప్రసాద్, యం. సారంగం, డా. నిఖిల్, జె. నవీన్, శ్రీకృష్ణ హస్పటల్ మేనేజింగ్ డైరెక్టర్లు సత్యం, రాజేందర్, పిఆర్ఓ శ్యాం తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# పలువురుకు దుస్తుల పంపిణీ

*చెన్నారావుపేట, డిసెంబర్ 31, ప్రభాతవార్త*

మండలంలోని సూరిపల్లి గ్రామంలో పలువురు దంపతులకు దాతలు ఆదివారం దుస్తుల పంపిణీ చేపట్టారు.శ్రీ మహాలక్ష్మి గణపతి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎస్వి నాగేశ్వరరావు, రామారావు, శ్రీనివాస్, రాంబాబుల ఆధ్వర్యంలో అదే గ్రామానికి చెందిన పల్లెపోతుల లక్ష్మీ నరసయ్య చెన్నారావుపేట ఎస్సై శ్రీనివాస్ చేతుల మీదుగా 58 మంది దంపతులకు చీరలు,పంచలను అందించారు.

ఈ సందర్భంగా ఎస్సై శ్రీనివాస్ మాట్లాడారు.ప్రతి ఒక్కరూ సేవా గుణాన్ని అలవర్చుకోవాలని సూచి ంచారు.ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ 12వ వార్డు కౌన్సిలర్ చిట్యాల జనార్ధన్ రావు, గ్రామ సర్పంచ్ సింగారపు గీత భాస్కర్, ఉపసర్పంచ్ చుక్క అయిలయ్య తదితరులు పాల్గొన్నారు.




## దమ్మపేటలో నూతన ఏడాది సందడి



*దమ్మపేట, డిసెంబర్ 31 ప్రభాతవార్త*

మండల కేంద్రం దమ్మపేటలో ఆదివారం నూతన ఏడాది సందడి నెలకొంది. 2023 నూతన సంవత్సరానికి స్వాగతం పలికేందుకు గాను దమ్మపేటలోని ప్రధాన సెంటర్‌లో మిఠాయిలు, రంగవల్లుల కోసం వివిధ రకాల రంగుల దుకాణాలను ఏర్పాటు చేశారు. దీంతో విద్యుత్ దీపాలతో సెంటర్‌లో సందడి నెలకొంది. అంతే కాకుండా మహిళలు గృహ సముదాయాల వద్ద నూతన ఏడాదికి స్వాగతం పలుకుతూ రంగవల్లులను సిద్ధం చేస్తూ బిజీ బిజీగా కనిపించారు.

## వాసవిక్లబ్ బెస్ట్ ప్రెసిడెంట్ అవార్డు అందుకున్న శీమకుర్తి



*అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 31 ప్రభాతవార్త:*

అశ్వారావుపేట మండల వాసవిక్లబ్ ప్రెసిడెంట్‌గా పనిచేసిన శీమకుర్తి సుబ్బారావుకు బెస్ట్ ప్రెసిడెంట్ అవార్డు లభించింది. రీజనల్ పరిధిలో జరిగిన వాసవిక్లబ్ బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమంలో వాసవిక్లబ్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ పాలకుర్తి గాయత్రి చేతుల మీదుగా బెస్ట్ ప్రెసిడెంట్ అవార్డును అందుకున్నారు.

## మృతిరాలు కుటుంబానికి ఆర్థిక సహాయం



**దుగ్గొండి, డిసెంబర్ 31, ప్రభాతవార్త**

మండలంలోని వెంక టాపురం గ్రామానికి చెందిన వంగపెల్లి రాజమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు.ఆదివారం మృతిరాలి కుటుంబాన్ని నాయిబ్రాహ్మణ సేవ సంఘం మండల శాఖ అధ్యక్షుడు యాదగిరి, సుధాకర్, కుమార్, వెంకన్న, రాజు పరామర్శించి ఓదార్చారు.ఎలా మృతి చెందారో వివరాలు అడిగి తెలుసుకున్నారు.మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు.

# తప్పుడు ఆరోపణల పట్ల తీవ్ర ఆక్షేపణ

## - కబ్జాలు చేయలేదు... న్యాయపరంగానే కొనుగోలు చేశా..- మాజీ ఆర్టీఏ కమిషనర్

*కారేపలి, డిసెంబర్ 31, ప్రభాతవార్త :*



భూమికి సంబంధించి ఉసిరికాయలపల్లి గ్రామానికి చెందిన పచ్చిపాల భద్రమ్మ కుటుంబం చేస్తున్న తప్పుడు ఆరోపణలను ఖండిస్తున్నామని పార్టీ మాజీ ఆర్టీ కమిషనర్ శంకర్‌నాయక్ ఆదివారం పేర్కొన్నారు. మండల పరిధిలోని ఆలియాతండా గ్రామం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ..... సమాజంలో తన ప్రతిష్టను దిగజారిచేందుకు కొందరు వ్యక్తులు కావాలనే కుటుంబంపై భూములకు సంబంధించి చేస్తున్న ఆరోపణలలో వాస్తవం లేదన్నారు. 2020వ సంవత్సరంలో 0548/37/5/4,548/37/5/5సర్వే నెంబర్‌లలో గల 4ఎకరాల భూమిని పచ్చిపాల సోయ్య, పచ్చిపాల శ్రీనివాసరావు నుండి కొనుగోలు చేశానని, చట్టప్రకారం 2021వ సంవత్సరంలో భూములు రిజిస్ట్రేషన్ చేసుకున్నానన్నారు. సదరు భూములు కొనుగోలు చేసిన నాటి నుండి సర్వే చేయించుకుని, స్వాధీనంలోకి తీసుకొని చుట్టు ప్రహరీ నిర్మాణం సైతం చేపట్టామన్నారు. నేటి ఈ ప్రక్రియ వరకు సజావుగా సాగిందని ఇటీవల కాలంలో పచ్చిపాల భద్రయ్య అతని కుటుంబ సభ్యులు తమ భూమి ఎకరం 20కుంటల భూమిని ఆక్రమించారంటూ అనేక ధపాలుగా ఇబ్బందులకు గురిచేసారన్నారు. నిబంధనల ప్రకారం ధరఖాస్తు చేసుకొని గిరి వికాస్ ద్వారా బోరు నిర్మాణం చేపట్టి పామాయిల్ మొక్కలు సైతం వేశానని అనేకమార్లు పచ్చిపాల భద్రయ్య తన కుటుంబ సభ్యులతో పాటు మరి కొంత మందితో కలిసి వాటిని ధ్వంసం చేశారని ఈ విషయంపై పోలీస్ స్టేషన్‌లో సైతం ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు. దీంతో పాటుగా తన ఇంటికి వచ్చే ఎంతో మంది రైతులకు రహదారి మార్గంగా ఉన్న రోడ్డును సైతం అడ్డంగా కందాకాలు తవ్వి అనేక ఇబ్బందులు సృష్టించారని వాపోయారు. అయితే భూములకు సంబందించి తన వద్ద తవ్వి అనేక ఇబ్బందులు సృష్టించారని వాపోయారు. అయితే భూములకు సంబంధించి తన వద్ద అన్ని ఆధారాలు ఉన్నాయన్నారు. న్యాయపరంగా భూమి కొనుగోలు చేశామని మమ్మల్ని మా ప్రతిష్ఠతను, క్యారెక్టర్‌లను ఆ శాశ్వతం చేయడానికి మా ఆత్మగైరవాన్ని దెబ్బతీయడానికి చూస్తున్నారన్నారు. గిరిజన కుటుంబంలో పుట్టామనేమో తెలియదు కానీ అది మనస్సులో పెట్టుకొని కొందరు వ్యక్తులు చేస్తున్న కుట్రలు దయచేసి ఎవ్వరు నమ్మొద్దని పేర్కొన్నారు. చటాద్టలు న్యాయస్దానాలు ఉన్నాయి... ప్రభుత్వం ఉంది.... అధికారులు ఉన్నారు... ఏ రకంగా తీర్పు వచ్చినా దాన్ని స్వాగతిస్తామని తెలిపారు.

.

# కోదండ రామాలయంలో శోభయాత్ర

*వైరా,డిసెంబర్31,ప్రభాతవార్త:*





వైరా కోదండ రామస్వామి దేవాలయంలో బాలరాముని విద్యా ప్రాణప్రతిష్ట చేసి అక్షింతలతో వైరా పురవీధుల్లో శోభయాత్ర నిర్వహించారు. వైరాలోని శ్రీరామ భక్తులు, మహిళలు శ్రీరామ్ తీర్ధ ట్రస్ట్ సభ్యులు డ్రెస్‌కోడ్‌తో శోభయాత్రలో పాల్గొన్నారు. కోదండ రామస్వామి దేవాలయం ప్రధాన అర్చకులు ఆరుట్ల సతీష్‌కుమార్, కేతముక్కల సురేష్‌శర్మ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించి శోభయాత్రను ప్రారంభించారు. శ్రీరామ భక్తులు హనుమాన్ భక్తులు పెద్ద సంఖ్యలో శోభయాత్రలో పాల్గొన్నారు. అర్చకులు మాట్లాడుతూ అయోధ్య నుండి రాముల వారి అక్షింతలు తెలంగాణలోని అన్ని గ్రామాలకు చేరాయని, జనవరి1 నుండి 15 వరకు మహిళా భక్తులు భక్త బృందం అవి మీ ఇంట్లో ఉన్న అక్షింతలతో కలిపి చాలని ఇచ్చే అక్షింతలతో ఇంట్లో ఉన్న అక్షింతలు తయారు చేసి కలుపుకోవాలని తెలిపారు. అక్షింతలతో పాటు దేవాలయం ఫొటోను దేవాలయం వివరాలతో కరపత్రం ఇంటికి ఇస్తారని వాటిని భక్తులు ఫ్రేమ్ కట్టించి ఇంట్లో పెట్టుకోవాలని నిరంతరం అద్భుత ముహూర్తం మనం గుర్తు చేసుకోవడానికి పనికి వస్తుందని అఅన్నరు. జనవరి22 ఉదయం 11.30 గంటల నుండి అయోధ్యలోని జన్మభూమి రామాలయం ప్రతిష్ట మొదలు అవుతుందని దేవాలయంలో కాని భజన చేసి రామ విజయ మహా మంత్రం 108 సార్లు జపించి హనుమాన్ చాలీసా జపిసూనత అయోధ్యలో ప్రతిష్ట కాగానే భక్తులందరూ తలలపై పెద్దలతో అక్షింతలు వేయించుకోవాలని తెలిపారు. ఈ శోభయాత్రలో కోదండ రామాలయం చైర్మన్ మిట్టపల్లి సత్యంబాబు, రాజ్యలక్ష్మి దంపతులు, 12వ వార్డు కౌన్సిలర్ వనమా విశ్వేశ్వరరావు, భక్తులు గజ్జల కృష్ణమూరినత, బండారు భాస్కర్‌రావు, అనుమోలు భాస్కర్‌రావు, లోక వేణు, తెనాలి బజారు, గ్రంధి లక్ష్మీనరసయ్య, మిట్టపల్లి జగన్ దంపతులు రంగా సత్యనారాయణ దంపతులు శ్రీరామ మహిళా భక్త బృందం పాల్గొన్నారు.

# వైరాలో తెలంగాణ టిజేఏసి సమావేశం

*వైరా,డిసెంబర్31,ప్రభాతవార్త:*



వైరాలోని సిపిఐ ఎంఎల్ ప్రజాపంధా పార్టీ కార్యాలయంలో పూర్ణకంటి రామారావు అధ్యక్షతన జేఏసి చైరనమన్ షేక్ పాషా, కంకణాల అర్జున్‌రావు, సంపసాల వరదరాజు, కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో తెలంగాణ ఉద్యమకారులకు రాష్ట్ర ప్రభుత్వం గుర్తించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్‌రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. వారు మాట్లాడుతూ ఉద్యమంలో పాల్గొన్న వారందరూ పేదవారని వారికి ప్రభుత్వం తగిన విధంగా సహకారం అందించాలని కోరారు. తెలంగాణ ఉదనయమంలో పాల్గొన్న ప్రతి కుటుంబానికి లబ్ది చేకూరేలా చూడాలని, ఇంటి స్థలంలో పాటు ఇంటి నిర్మాణం చేపట్టాలని, ప్రతి తెలంగాణ ఉద్యమకారులకు కూడా ఇవ్వాలని విజ్ఞపినత చేశారు. తెలంగాణ ఉద్యమకారులకు వారి కుటుంబ సభ్యులకు ఇంటి స్థలాలు ఇంటి నిర్మాణంతో పాటు పెన్షన్ ప్రకటించాలని, రూ.10లక్షలు ఆరోగ్యభీమా, ఉచిత వైద్యం కల్పించాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో దొంతబోయిన నర్సింహారావు, సత్యనారాయణ, పాశం కుమార్, దర్గయ్య, శేషు, ఓ.శ్రీను, నల్లగట్ల బాబు, భూక్యా వెంకన్న, కనిగంటి వెంకటేశ్వర్లు, మిట్టపల్లి రాఘవరావు, రాజు పాల్గొన్నారు.




## తురక నారాయణకు ముదిరాజుల సన్మానం

*కారేపలి, డిసెంబర్ 31, ప్రభాతవార్త :*

కారేపల్లి రైల్వే జంక్షన్ కమిటీ సలహాదారుడిగా నియమితులైన తురక నారాయణను జిల్లా ముదిరాజుల సంఘం నాయకులు ఆదివారం ఘనంగా సన్మానించారు. కారేపల్లిలో జిల్లా ముదిరాజుల సంఘం అధ్యక్షుడు కొప్పెర జానకి రాములు శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ముదిరాజు కులానికి చెందిన సుమారు 30సంవత్సరాలుగా జాతీయ పార్టీలో పనిచేస్తున్న నారాయణకు రైల్వే శాఖ ఈ గుర్తింపు ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు. రాబోయే కాలంలో మరిన్ని పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. కారేపల్లికి చెందిన పలువురు బీసీ సంఘం నాయకులు నారాయణకు శుభాకాంక్షలు తెలిపి మిఠాయిలు తినిపించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ముదిరాజ్ సంఘం ప్రధాన కార్యదర్శి బి శ్రీనివాసరావు, నాయకులు మామిడి వెంకటేశ్వరరావు, కారేపల్లి బీసీ నాయకులు జడల వెంకటేశ్వర్లు, మారబోయిన రామచంద్రయ్య, పేర్ని వెంకటేశ్వర్లు, తురక సాంబయ్య, తురక రాంబాబు, ఉడుతల సంపత్, తురక కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆరు గ్యారంటీల దరఖాస్తులను ఇంటింటికి పంపిణీ



*వైరా,డిసెంబర్31,ప్రభాతవార్త:*

వైరా మండలం అష్ణగుర్తి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాల దరఖాస్తులను స్థానిక గ్రామ సర్పంచ్ ఇటుకల మురళి ఇంటింటికి తిరిగి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆరు గ్యారంటీ పథకాల వివరాల గురించి గ్రామస్థులకు తెలియజేశారు. దరఖాస్తులను పూర్తిగా నింపి రెండో తేదీన జరిగే గ్రామసభలో దరఖాస్తులను అందజేయాలని కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేదల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నారని అన్నారు. అన్ని వర్గాల ప్రజలను ఆదుకునేందుకఉ ఆరు గ్యారంటీ పథకాలను ప్రవేశపెట్టారని, వాటిని అమలు చేసేందుకు గ్రామసభల ద్వారా దరఖాస్తులను తీసుకుంటున్నారని తెలిపారు. అర్హులైన లబ్దిదారులందరూ ప్రజాపాలన సభకు హాజరై దరఖాస్తు అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి, సిబ్బంది పాల్గొన్నారు.

## సర్పంచ్‌ల పదవికాలాన్ని పొడిగించాలి: పరికపల్లి

*కొణిజర్ల,డిసెంబర్31,ప్రభాతవార్త:*



సర్పంచ్‌ల పదవికాలాన్ని పొడిగించి గ్రామపంచాయతీల పెండింగ్ నిధులు విడుదల చేయాలని మండల పరిధిలో గల పెద్దమునగాల సర్పంచ్ పరికపల్లి శ్రీనివాసరావు ఆదివారం విలేకరుల సమావేశంలో ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా పరికపల్లి మాట్లాడుతూ గత ప్రభుత్వం సర్పంచ్‌లందరిని నమ్మించి గొంతు కోసిందని, ప్రతి నెల పంచాయతీ అకౌంట్‌లో డబ్బులు వేస్తామని, కెసిఆర్ మాయమాటలు చెప్పి మోసం చేసిందని విమర్శించారు. ఒక్కొక్క సర్పంచ్ లక్షలాది రూపాయలు అప్పులపాలై కొందరు ఆత్మహత్యలు చేసుకున్నారని, పరిస్థితి ఇలానే ఉంటే చాలా మంది సర్పంచ్‌లు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితులు ఉన్నాయని తెలిపి ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పందించి తక్షణమే సర్పంచ్‌ల పదవికాలం పొడిగించి పెండింగ్‌లో ఉన్న పంచాయతీల నిధులను వెంటనే ప్రభుత్వం విడుదల చేయాలని కోరారు.

# వృద్దులకు, వికలాంగులకు దుప్పట్లు పంపిణీ



*కల్లూరు, డిసెంబర్ 31, ప్రభాతవార్త*

కల్లూరు పట్టణ పరిధిలోని శాంతినగర్ వీధిలో గల శాంతినగర్ డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన వృద్దులకు, వికలాంగులకు దుప్పట్ల పంపిణీ కార్యక్రమంలో సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యురాలు మట్టా రాగమయి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎస్‌డిఎస్ వారు చేపడుతున్న సేవా కార్యక్రమాలను కొనియాడారు. అదే విధంగా ప్రభుత్వం చేపట్టిన ఆరు గ్యారంటీలకై ప్రజాపాలన కార్యక్రమంలో తమ వివరాలను నమోదు చేసుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. స్థానిక ఎంపిటిసి కొండూరు కిరణ్ మాట్లాడుతూ స్థానిక సమస్యలు వివరించారు. మధిర రోడ్‌లో ని డంపింగ్ యార్డ్‌ను తొలగించాలని, శాంతినగర్‌లో డ్రైనేజీ సమస్యను, శాంతి నగర్‌లోని యువకులకు ఉపాధి అవకాశాలు సమస్యను వివరించారు. స్థానిక కల్లూరు నాయకులు పసుమర్తి చందర్‌రావు మాట్లాడుతూ శాంతినగర్‌లో పేదలకు, గృహ నిర్మాణాలు కావాలని, ఎస్డీఎస్ వారి లాభాపేక్ష లేని సేవలను గొప్పగా చెప్పారు. పేద ప్రజల కోసం ఎప్పుడూ ముందు వరుసలో ఉంటామని మాట ఇచ్చారు. కల్లూరు ఎస్ఐ రఘు మాట్లాడుతూ 31వ తేది రాత్రి యువకులు తగు నిబంధనలు పాటిస్తూ న్యూ ఇయర్ వేడుకలు జరుపుకోవాలని, జాగ్రత్తలు వహించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ఎస్‌డిఎస్ అధ్యక్షులు ఖమ్మంపాటి వీరయ్య, ఉపాధ్యక్షులు కెవి, సెక్రటరి ఖమ్మంపాటి శ్రీనివాసరావులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుర్రాల సత్యానందం, తేళ్ళూరి కృష్ణ, జొన్నలగడ్డ కుమారి, కంచపోగు అనూష, గద్దల శ్రీరాములు, పి. కేజియ, కనకపూడి జయరాజు, కంటిపూడి రాణి, సుధీర్, కె. అప్పలస్వామి, కిన్నెర రాజు, కంచపోగు ఉపేంద్ర, కొత్తపల్లి వీరేందర్, కిషోర్, రావూరి సీతారాములు, మేడిసీతారాములు పాల్గొన్నారు.

# తల్లాడ సర్పంచ్‌కు పోటీ చేసేందుకు పెరుగుతున్న ఆశావాహులు

## - తిరిగి పోటీ చేసేందుకు సంధ్యారాణి నిర్ణయం...?



*తల్లాడ, డిసెంబర్ 31, ప్రభాతవార్త*

గ్రామ పంచాయితీల ఎన్నికలకు రెండు నెలలు గడువు ఉండగానే కాంగ్రెస్ పార్టీతో పాటు, బీఆర్ఎస్‌లో కూడా ఆశావాహుల సంఖ్య పెరుగుతూ ఉంది. ప్రస్తుతం సర్పంచ్‌గా పొట్టేటి సంధ్యారాణి కూడా మరోసారి తనకు అవకాశం వస్తే బరిలో నిలిచేందుకే ఇప్పటి నుంచే ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిసింది. ఇటీవల ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ క్రిస్టియన్ సోదరులకు క్రిస్మస్ కానుకలు పంపిణీ చేయడం కోసం తల్లాడకు రాగా సర్పంచ్ మామ పొట్టేటి జనార్ధన్‌రెడ్డి ఈ మేరకు ఆమెతో సర్పంచ్ ఎన్నికపై గుసగుసలాడినట్లు తెలిసింది. కాంగ్రెస్ నుండి ఇవే రిజర్వేషన్లు కొనసాగితే తల్లాడ నుండి ఎంపిటిసిగా ఉన్న దగ్గుల రఘుపతిరెడ్డి కుటుంబం నుండి కోడలు, ఇటీవల బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లో చేరిన రాయల రాము సతీమణి, బీఆర్ఎస్ నుండి దగ్గుల శ్రీనివాసరెడ్డి సతీమణితో పాటు మరో ఇద్దరు ఎన్ఆర్ఐలు పోటీ చేస్తారనే ప్రచారం సాగుతోంది. మొన్నటి వరకు సంధ్యారాణి కుటుంబ సభ్యులు రెండో సారి పోటీ చేసేందుకు అఇష్టతతో ఉండగా ఎమ్మెల్యేగా రాగమయి గెలవడంతో మరోసారి పోటీచేయాలని నిర్ణయించుకోవడంతో పాటు నారాయణపురంలో తన అనుచరులతో కూడా పోటీచేస్తే ఎలా ఉంటుందోనని చర్చలు జరిపినట్లు తెలిసింది. పరిణామాలు మారటంతో ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే నాటికి మరి కొందరు ఆశావాహులు పంచాయితీ ఎన్నికలపై పోటీచేసేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. 2024 ఎన్నికల సీజన్ కావడంతో ఇప్పటి నుంచే నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని విందులు కూడా ఏర్పాటు చేసి ఆకర్షించుకోవడం కోసం ఆశావహులు చేస్తున్న కృషి ఎంత వరకు సత్ఫలితాలు ఇస్తాయో వేచి చూడాల్సి ఉంది. ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికల్లో తల్లాడ పంచాయితీలో దాదాపు వెయ్యి ఓట్లు కాంగ్రెస్‌కు అధికంగా పోలవడంతో కాంగ్రెస్‌లోనే ఎక్కువ పోటీ నెలకొందనటంతో సందేహం లేదు.

# మెపా నర్సంపేట నియోజకవర్గ కన్వీనర్‌గా యాదగిరి ముదిరాజ్



**నర్సంపేట, డిసెంబర్ 31, ప్రభాతవార్త**

పట్టణంలోని మెపా కార్యాలయంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పెండ్యాల కృష్ణ ముదిరాజ్ అధ్యక్షతన ఆదివారం జరిగిన సమావేశానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులి దేవేందర్ ముదిరాజ్ హాజరై నర్సంపేట నియోజకవర్గ కన్వీనర్‌గా పెండ్యాల యాదగిరి ముదిరాజ్‌ని నియమించారు. అనంతర్ణ మాట్లాడుతూ జాతి ఐక్యత అభివృద్ధి కోసం మెపా ఎల్లవేళలా రాజకీయాలకు అతీతం గా పనిచేస్తుందని, ఇందులో సేవా గుణంలో ఉండాలే తప్ప రాజకీయ వేదికలుగా ముదిరాజ్‌లని వాడుకోరాదని, అనంతరం జిల్లా ప్రధాన కార్యదర్శి పెండ్యాల కృష్ణముదిరాజ్ మాట్లాడు తూ నర్సంపేటలో అందరీ కలుపుకొని మోపా ముదిరాజ్‌ల ఉన్నతి కోసం పని చేస్తుందని అని ఆ దిశగా ముందుకు వెళ్లాలని అన్నారు. అనంతరం కన్వీనర్‌గా ఎన్నిక అయిన యాదగిరి ముదిరాజ్ మాట్లాడుతూ జాతి అభివృద్ధి కోసం నిరంతరం సేవా చేసానని, ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెండ్యాల కృష్ణ, ఉపాధ్యక్షులు దొంతరబోయిన నగేష్ ముదిరాజ్, సలహాదారులు పిట్టల కుమార్, డివిజన్ బాధ్యులు దోని చేరాలు, మేపా రాష్ట్ర నాయకులు నీరటి రాజు, సింగారపు రామ కృష్ణ, దండు చిరంజీవి, కొక్కు నరసింహస్వామి, చెన్నారావుపేట మండల బాధ్యులు హంస వెంకటేశ్వర్లు, పెండ్యాల ప్రభాకర్, సదానందం, మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి దుండి అశోక్, రమేష్, చొప్పరి శోభన్, పెండ్యాల ప్రభాకర్, కాట గణేషన, కొక్కు రామ కృష్ణ, చింతకాయల రాజ్‌కుమార్, నిరంజన్‌స్వామి, యెడ సందీప్, పొన్నం కొమ్మయ్య, దండు రాజేందర్, మేక నవీన్, చెట్టుబోయిన నరసింహస్వామి, పెద్దలు పాల్గొన్నారు.

## ఎన్నికల హామీలను అమలు చేయాలి

**నర్సంపేట, డిసెంబర్ 31, ప్రభాతవార్త**

ఓట్లు సీట్లు అధికారం ప్రజా సమస్యల పరిష్కారం కోసమేనని ఈ క్రమంలో ఎన్నికల్లో ఇచ్చిన హామీను బేషరతుగా అమలు చేసి ప్రజలను ఆదుకోవాలని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ డిమాండ్ చేశారు. ఆదివారం ఎంసిఎపి(యు) నర్సంపేట డివిజన్ కమిటీ సమావేశం లో మాట్లాడుతూ కొత్తగా ఏర్పడిన తెలంగాణ ప్రభుత్వం ప్రజా సంక్షేమ కోసం కృషి చేయాలని ఎన్నికల్లో చ్చిన ప్రతి హామీని తక్షణమే అమలులోకి తీసుకురా వాలని తద్వారా ప్రజలకు ఇచ్చిన మాట నిలుపుకోవాలని డిమాండ్ చేశారు. బేషరతుగా అర్హులందరికీ పథకాలు వర్తింప జేయాలని కోరారు. రైతు బంధు డబ్బులను తక్షణమే రైతుల ఖాతాలలో జమ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ్ నర్ర ప్రతాప్, మహమ్మద్ రాజాసాహెబ్, బాబు రావు, నాగెల్లి కొమురయ్య, రాజమౌళి, సాంబయ్య, జన్ను రమేష్, పాల్గొన్నారు.




## ట్రస్మా వైరా డివిజన్ కోశాధికారిగా టికె. ప్రసన్నన్

*తల్లాడ, డిసెంబర్ 31, ప్రభాతవార్త*



ట్రస్మా వైరా డివిజన్ కోశాధికారిగా తల్లాడ యూనివర్శల్ విద్యాలయం కరస్పాండెంట్ టికె. ప్రసన్నన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం వైరాలో ఠాగూర్ విద్యాలయంలో జరిగిన ట్రస్మా వైరా డివిజన్ కమిటి సర్వసభ్య సమావేశంలో ఈ ఎన్నిక నిర్వహించారు. డివిజన్ అధ్యక్షులుగా నాగులవంచ ఆదర్శ విద్యాలయంకు చెందిన బోడెపూడి కిరణ్, కార్యదర్శిగా తనికెళ్ళ మిలీనియం పాఠశాల కరస్పాండెంట్ జోనెబోయిన నరసింహారావులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా టికె. ప్రసన్నన్ మాట్లాడుతూ ట్రస్మా నాయకులు నాపై నమ్మకంతో అప్పగించిన బాథ్యతలను పూర్తి స్థాయిలో నిర్వహిస్తానని తెలుపుతూ రాష్ట్ర, జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## న్యూ ఇయర్ వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలి

*తల్లాడ, డిసెంబర్ 31, ప్రభాతవార్త*



తల్లాడ మండలంలో న్యూ ఇయర్ వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలని తల్లాడ ఎస్సై పి. సురేష్ ఒక ప్రకటన విడుదల చేశారు. మద్యం సేవించి వాహనాలను అజాగ్రత్తగా నడపవద్దని, యువకులు అత్యాశకు పోయి కుటుంబాలను చిన్నాభిన్నం చేసుకోవద్దని, రాత్రి వేళల్లో రోడ్ల వెంట బైకులపై తిరగవద్దని, చట్టాలు కఠినంగా ఉన్నందున యువత జాగ్రత్తగా ఉండాలని విజ్ఞప్తి చేస్తూ మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## మంత్రి సీతక్కను కలిసిన నాసిరెడ్డి

మంగపేట డిశంబర్31, ప్రభాతవార్త

ములుగు జిల్లా కేంద్రంలో మంత్రి క్యాంపు కార్యాలయంలో ఆదివారం రాష్ట్ర పంచాయితీ రాజ్, శిశు సంక్షేమశాఖా మంత్రి సీతక్కను జాతీయ మిర్చి టాస్ క్ ఫోర్స్ డైరెక్టర్, కాంగ్రేస్ పార్టీ సీనియర్ నాయకులు నాసిరెడ్డి సాంబశివరెడ్డి కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి మంత్రి కోసం ప్రత్యేకంగా తయారు చేయించిన చందన హారాన్ని సీతక్కకు బహుకరించారు. అనంతరం శాలువా, పుష్పగుచ్ఛం అందించారు. ఈసందర్భంగా సాంబశివారెడ్డి మాట్లాడుతూ కేరళ రాష్ట్రంలో ప్రాసెస్ చేయబడిన సువాసనలు గల చందన హారాన్ని షీల్డ్ కల్ప, స్వచ్ఛమైన గంధం, నూనె, సుగంధ ధ్రవ్యాల మిశ్రమం జోడించి భారతీయ గ్రామీన హస్త చందన కళాకారులతో ప్రత్యేకంగా తయారు చేసిన సువాసనలు ఎదజల్లుతున్న చందన హారాన్ని తనకు ఇష్టమైన నాయకురాలు సీతక్కకు అందించారు. మంత్రి సీతక్క చందన హార విశేషాలను, స్థానిక సమస్యలను సాంబశివరెడ్డిని అడిగి తెలుసుకున్నారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజలకు సేవ చేయాలని మంత్రి సీతక్క సాంబశివరెడ్డికి సూచించారు. గతంలో కూడా యాలకులతో కూడిన సుగంధ హారాన్ని, సుగంధ ధ్రవ్యాలను అందించిన విషయాన్ని గుర్తు చేసుకున్నారు. ఈకార్యక్రమంలో వికాస్ అగ్రీ పౌండేషన్ వైస్ చైర్మెన్ పచ్చిపులుసు నరేష్, సీసీ కార్తీక్ తదితరులు పాల్గోన్నారు.

## రేవంత్ పాలనలో సంక్షేమ పథకాలు

**వెంకటాపూర్, డిసెంబర్ 31, ప్రభాతవార్త :**

కాంగ్రేస్ ప్రభుత్వ పాలనలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయని కాంగ్రేస్ పార్టీ మండల అధ్యక్షులు, లక్ష్మీపురం సర్పంచ్ చెన్నోజు సూర్యనారాయణ అన్నారు. గ్రామ పంచాయతీ కార్యాలయ అవరణలో శనివారం నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని అన్నారు. ఆరు గ్యారంటీలను పక్కాగా అమలు చేసే దిశగా అధికారులు కృషి చేయాలని ఆయన సూచించారు. ప్రజలు ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకొని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో కార్యదర్శి రమేష్,ఏఈఓ జ్యోతిరాణి, ఎస్. రమేష్, ఆర్ఐ సిహెచ్. కిరణ్ కుమార్, వేణుగోపాల్, కృష్ణాకర్, రత్నం సుమలత, సిఏ పెరక సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

# కోటి ఆశలతో కొత్త సంవత్సరంలోకి..

## గతించిన ఏడాదికి ఘనంగా వీడ్కోలు

కామేపల్లి, ప్రభాతవార్త:

కామేపల్లి మండల ప్రజలు ఆదివారం గతించిన ఏడాదికి ఘనంగా వీడ్కోలు పలికారు. కోటి ఆశలతో కొత్త ఏడాదిలోకి ప్రవేశించేందుకు రాత్ర ంగా జాగరం చేసి ఆనందోత్సాహాలతో స్వాగతం పలికారు. 2023లో జరిగిన సంఘటలన్నీ ఒకసారి నెమరువేసుకుని కొత్త సంవత్సరంలోకి ప్రవేశించేందుకు రోజంతా ఉత్కంఠభరితంగా ఎదురుచూసారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని ఒకరికొకరు ఆత్మీయానురాగాలతో పరస ్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు. స్వీట్లు, కేక్‌లను కూడా పంపిణీ చేసారు. తమ తమ గృహాలను శోభాయమానంగా



అలంకరించుకుని ముంగిట్లో రంగులతో కూడిన రంగవల్లులను వేసారు. వివిధ ఆలయాల్లో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. సెల్‌ఫోన్ వాట్సాప్‌ల ద్వారా ఎక్కువగా శుభాకాంక్షలు తెలిపారు. అయితే గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది ఆయా కార్యక్రమాల ప్రాధాన్యత కొంత పెరిగింది. కాగా సిఐ బి. తిరుపతిరెడ్డి, ఎస్ఐ పి. ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు




జరగకుండా బందోబస్తు నిర్వహించారు. వాహన తనిఖీలు కూడా నిర్వహించారు. కాగా ఎంపిడివో కుడుముల విజయభాస్కర్‌రెడ్డి, తహశీల్ధార్ చల్లూరి సుధాకర్, ఎవో బి. తారాదేవి, ఎపిఎం కట్టా సురేందర్‌బాబు, ఏపివో ఏ. శ్రీరాణి, ట్రాన్స్‌కో ఏఈ ఎన్. శ్రీనివాసులు ప్రజలకు నూతన సంవత్సరంను పురస్కరించుకుని శుభాకాంక్షలు తెలిపారు.

# మధుకాన్ షుగర్స్ వెంటనే చెరకు కటింగ్ పర్మింట్‌లు ఇవ్వాలి

-చెరకు కటింగ్ పర్మిట్‌లు ఇవ్వకపోతే ఆంధోళన చేస్తాం
-ఎండిపోతున్న పంటలకు సాగర్ జలాలు సరఫరా చేయాలి
-చెరకు రైతుల సంఘం రాష్ట్ర సహయ కార్యదర్శి రచ్చ నర్సింహరావు డిమాండ్

నేలకొండపల్లి, ప్రభాతవార్త:

మధుకాన్ షుగర్స్ యాజమాన్యం వెంటనే చెరకు కటింగ్ పర్మిట్‌లు ఇచ్చి చెరకు రైతులను ఆదుకోవాలని, లేని యెడల మధుకాన్ షుగర్ ఫ్యాక్టరీ ముందు పెద్దఎత్తున చెరకు రైతాంగంతో ఆంధోళన చేస్తామని చెరకు రైతుల సంఘం రాష్ట్ర సహయ కార్యదర్శి, తెలంగాణ రైతు సంఘం జిల్లా నాయకుడు రచ్చ నర్సింహరావు హెచ్చరించారు. ఎండిపోతున్న పంటలను కాపాడేందుకు తక్షణమే సాగర్ జలాలను సరఫరా చేయాలని ఆయన చెప్పారు. ఆదివారం నేలకొండపల్లి నందు స్ధానిక విలేకరులతో రచ్చ నర్సింహరావు మాట్లాడుతూ సాగర్ కెనాల్‌తో పాటు పాలేరు రిజర్వాయర్‌ను ఆధారం చేసుకుని కూసుమంచి, నేలకొండపల్లి మండలాల పరిసర గ్రామాల పరిధిలోని వేలాది ఎకరాలలో రైతులు చెరకు పంటలను సాగు చేస్తున్నారని ఆయన చెప్పారు. ఈ ఏడాది తీవ్ర వర్షాభావ పరిస్ధితుల నేపథ్యంలో సాగర్ జలాలు అడుగంటి



పోవడంతో చెరకు పంటలకు నీరందక ఎండిపోతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేసారు. గత కొద్ది రోజులుగా మధుకాన్ షుగర్ ఫ్యాక్టరీ యాజమాన్యం చెరకు క్రషింగ్‌కు పర్మిట్‌లు ఇవ్వకపోవడంతో చెరకు రైతులు ఆంధోళన చెందుతున్నారని ఆయన చెప్పారు. గతంలో నెలకు నాలుగు సార్లు నీటి తడులను అందించగా ప్రస్తుతం అందికూడా సాధ్యం కావడం లేదని ఆయన చెప్పారు. ఒకవైపు సాగర్ జలాలు సరఫరా జరగక చేతికందాల్సిన పంట చివరి దశలో కళ్ళ ఎదుట నిలువునా ఎండిపోతుండటంతో ఏమి చేయాలో దిక్కు తోచక రైతులు అయోమయంలో కొట్టుమిట్టాడుతున్నారని ఆయన అన్నారు. మరికొంత మంది రైతులకు తమ చెరకు పొలాల చుట్టు ప్రక ్క రైతులు బోరు బావుల ఆధారంగా వరి నాట్లు వేస్తుండటంతో చెరకు నరికి ఫ్యాక్టరీకి సరఫరా చేసేందుకు దారులు మూసుకు పోవడంతో చెరకు రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఆయన చెప్పారు. రైతుల పరిస్ధితులను దృష్టిలో పెట్టుకుని సంభందిత ఎన్ఎస్‌పి అధికారులు తక్షణమే సాగర్ జలాలను సరఫరా చేసి ఎండిపోతున్న పంటలను కాపాడాలని లేదా మధుకాన్ షుగర్ ఫ్యాక్టరీ యాజమాన్యం చెరకు కటింగ్ నిమిత్తం పర్మిట్‌లు అందించి చెరకును ఫ్యాక్టరీకి తరలించేందుకు సహకరించాలని ఆయన కోరారు.

# మట్టెవాడలో అంతర్‌జిల్లాస్ధాయి క్రీడోత్సవాలు

గూడూరు, డిసెంబర్ 31, ప్రభాతవార్త

మండలంలోని మట్టెవాడ గ్రామంలో అక్కడి కొమురంభీం యూత్ ఆధ్వర్యంలో ఈనెల (జనవరి) 10 నుండి మూడు రోజుల పాటు ఖమ్మం, వరంగల్ ఉమ్మడి జిల్లాల స్ధాయి క్రీడోత్సవాలు నిర్వహిస్తున్నట్లు యూత్‌క్లబ్ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం క్రీడోత్సవాలకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ క్రీడోత్సవాలలో కబడ్డీ, వాలీబాల్ క్రీడలు నిర్వహించడంతో పాటు సాంస్కృతిక పోటీలు పోటీలు ఉంటాయని సభ్యులు తెలిపారు. అదేవిధంగా అంతర్ మండల స్ధాయి (మానుకోట, కొత్తగూడ, గంగారం, గూడూరు, బయ్యారం మండలాలు) షటిల్ క్రీడలను కూడా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉమ్మడి ఖమ్మం, వరంగల్ జిల్లాల నుండి క్రీడాకారులు పెద్ద సంఖ్యలో ఈ క్రీడోత్సవాలలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. క్రీడోత్సవాల



ప్రారంభానికి మంత్రి సీతక్క, ఎమ్మెల్యే మురళీనాయక్‌ల చేతుల మీదుగా ప్రారంభిస్తారని తెలిపారు. వీరితో పాటు జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఎండి కాసిం, పిఎసిఎస్ చైర్మన్ చల్ల లింగారెడ్డి హాజరవుతారని తెలిపారు. కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమంలో సర్పంచ్ ఈసం సంధ్యసూర్యనారాయణ, తుడుందెబ్బ మండల అధ్యక్షుడు లింగాల కిరణ్‌కుమార్, యూత్ అధ్యక్షుడు ఈసం రమేష్, వీరస్వామి, అనిల్, ఆనంద్‌కుమార్, నరేష్, పాల్గొన్నారు.




## అర్చకుడు మధుసూదనాచార్యులు పదవీవిరమణ



నేలకొండపల్లి, డిసెంబర్ 31 ప్రభాతవార్త:

నేలకొండపల్లి గ్రామం లోని శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయం అర్చకుడు తూపురాణి మధుసూదనాచార్యులు పదవీ విరమణ చేసారు. ఈ సందర్భంగా ఆదివారం నేలకొండపల్లి లోని శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయం ఆవరణ నందు దేవాదాయశాఖ ఆధ్వర్యంలో దేవాలయం అర్చకులు తూపురాణి మధుసూదనాచార్యులు, ప్రమీల దంపతులకు దేవాదాయశాఖ ఈవో పి. నారాయణాచార్యులు శాలువా కప్పి ఘనంగా సన్మానించి నూతన వస్త్రాలను అందచేసారు. దాదాపు ముప్పై ఏళ్ళ పాటు శ్రీవేంకటేశ్వరస్వామి వారికి అత్యంత భక్తితో విశిష్టమైన పూజా సేవా కార్యక్రమాలు నిర్వహించిన అర్చకుడు తూపురాణి మధుసూదనాచార్యుల సేవలను పలువురు గ్రామ పెద్దలు ఘనంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో దేవాదాయశాఖ జూనియర్ అసిస్టెంట్ చిలకమర్రి లక్ష్మికళ్యాణి, సిబ్బంది చింతేటి కృష్ణమూర్తి, పగిళ్ళ శ్రీను, తోట సత్యం, గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

## 2న ఎమ్మెల్యే కనకయ్య అభినందన సభ

కామేపల్లి, డిసెంబర్ 31 ప్రభాతవార్త:

కామేపల్లి మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో జనవరి 2న మధ్యాహ్నం 12:30గంటలకు ముచ్చర్ల గ్రామంలోని వెంకటలక్ష్మీ ఫంక్షన్‌హాల్‌లో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అభినందన సభను నిర్వహిస్తున్నట్లు ఆదివారం తెలిపారు. సభలో ముఖ్య అతిధులుగా మాజీ కేంద్ర మంత్రి పోరిక బలరాం నాయక్, టీపీసీసీ జనరల్ సెక్రటరీ రామ్‌రెడ్డి గోపాల్‌రెడ్డి, జిల్లా పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, మాజీ డీసీసీబీ అధ్యక్షులు మువ్వ విజయ్‌బాబులు పాల్గొని ప్రసంగిస్తారని తెలిపారు. మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, గ్రామ శాఖల అధ్యక్షులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, యువజన నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, టీడీపీ, సీపీఐ, వైఎస్ఆర్ టీపీ నాయకులు విరివిగా పాల్గొని ఈ సభను విజయవంతం చేయాలని మండల కాంగ్రెస్ కమిటీ పిలుపునిచ్చింది.

## ఎస్సైను కలిసిన సిపిఐ నాయకులు




గార్ల, డిసెంబర్31 ప్రభాతవార్త:

నూతన ఎస్సైగా పదవీబాధ్యతలు చేపట్టిన నిమ్మతోట జీనత్‌కుమార్‌ను ఆదివారం పోలీస్‌స్టేషన్‌లో సిపిఐ రాష్ట్రసమితి సభ్యులు, వైస్‌ఎంపిపి కట్టెబోయిన శ్రీనివాస్, మండల కార్యదర్శి జంపాల వెంకన్న, పోతుల నరసింహరావు, మాగంలోకేష్ నాయకులు ఎస్సైను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందించారు.

# వైభవోపేతంగా భద్రాద్రి రామయ్య రాపత్తు సేవ





**-సేవలో తరించిన ప్రముఖ వైద్యులు డా.సుదర్శన్‌రావు,జయభారతి దంపతులు**

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :

భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామివారి దేవస్థానంలో వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాలలో భాగంగా ఈ నెల 23వ తేదీ శనివారం రాత్రి 8 గంటల నుండి శ్రీనమ్మాళ్వారుల పరమపదోత్సవాలు(రాపత్తు ఉత్సవాలు) ఘనంగా ప్రారంభమయ్యాయి. కాగా ఆదివారం గోదావరి నది బ్రిడ్జి సమీపంలోని శ్రీఅభయాంజనేయ వారి దేవాలయం (శ్రీరామదూత మండపం)లో వైభవంగా జరిగింది. శ్రీ సీతారామచంద్రస్వామి వారు రాపతోత్సవాలలో భాగంగా భక్తుల కోలాటాలు, వేదపండితుల మంత్రోచ్చరణలు, భక్తుల జయ జయ ధ్వానాల నడుమ ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో ఆశీనులై శ్రీరామదూత మండపం వద్దకు స్వయంగా పయనమై ప్రత్యేక సేవలు పొందారు. పట్టణంలోని ప్రముఖ వైద్యులు డా. జీ. వీ. వీ. సుదర్శన్ రావు, జయభారతి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు దంపతులు, జీయర్‌స్వామి ప్రత్యేక అతిధులుగా పాల్గొన్నారు. శ్రీ స్వామివారికి ప్రత్యేక పూజల అనంతరం రాపత్తు ఉత్సవాన్ని వీక్షించడానికి వచ్చిన భక్తులందరికీ ప్రసాద నివేదన చేశారు. అదేవిధంగా చిన్నారులు, కళాకారుల



నృత్యప్రదర్శన, పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నారు. కాగా శ్రీస్వామి వారి రాపత్తు ఉత్సవం నేడు దేవస్థానం ఆవరణంలోని చిత్రకూటమండపంలో జరగనుంది.

# కొలిక్కిరాని బీఎస్సీ నర్సింగ్ మేనేజ్‌మెంట్ కేటగిరి సీట్ల భర్తీ

**-సందిగ్ధంలో నర్సింగ్ విద్యార్థుల భవితవ్యం**

**-నీట్ అర్హత నిబంధనను తొలగించాలని అభ్యర్థన**

**-కన్వీనర్, మేనేజ్‌మెంట్ కేటగిరిలకు ఒకే రకమైన నిబంధనలు వర్తింపజేయాలని విన్నపం**

**-కేఎన్‌ఆర్ యూనివర్సిటీ నిర్ణయంపై ఆధారపడ్డ విద్యార్థుల భవిష్యత్తు**

**-ఐఎన్‌సీ నిబంధనలు పాటిస్తే సమస్య పరిష్కారం**

భద్రాచలం, ప్రభాతవార్త :

బీఎస్సీ (నర్సింగ్) కోర్సులో మేనేజర్‌మెంట్ కేటగిరికి చెందిన సీట్ల భర్తీ ఇంకా ఒక కొలిక్కిరాలేదు. దీంతో ఏమి తోచని అయోమయం స్థితిలో బీఎస్సీ (నర్సింగ్) విద్యార్థులు కొట్టుమిట్టాడుతున్నారు. ఈ కోర్సులో సుమారు 3వేల సీట్లు ఖాళీగా ఉండగా అడ్మిషన్ నియామకాలను సడలించాలని తెలంగాణ నర్సింగ్ విద్యార్థులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. బీఎస్సీ (ఎన్) కోర్సులో కాళోజీ నారాయణరావు యూనివర్సిటీ నందు 3వేల సీట్లు నింపబడలేదని, ఖాళీగా ఉన్నాయని, కన్వీనర్ కేటగిరిలో 500ల సీట్లు, మేనేజ్‌మెంట్ కేటగిరిలో 2500ల సీట్లు



ఖాళీగా ఉన్నాయని, కన్వీనర్ కేటగిరి, మేనేజ్‌మెంట్ కేటగిరి బీఎస్సీ (నర్సింగ్) ప్రవేశంలో ఒకే రకమైన ప్రవేశ నియమాలను వర్తింపజేయాలనే నిబంధనలను నడలించాలని విద్యార్థులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. తెలంగాణ రాష్ట్రంలో సుమారు 112 నర్సింగ్ కళాశాలలో ఉండగా 6500ల మంది విద్యార్థులు బీఎస్సీ నర్సింగ్ విద్యను అభ్యసిస్తున్నారు. ఇందులో 21 ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలు 1500ల మంది విద్యార్థు లకు కన్వీనర్ కేటగిరిలో విద్యార్థులకు ప్రవేశం కలదు. ప్రైవేట్ అన్ ఎయిడెడ్ నర్సింగ్ కళాశా లలు 91 ఉన్నాయి. వాటిలో 5వేల మంది విద్యార్థులకు ప్రవేశం కలదు. అందులో 3 వేల మం ది కన్వీనర్ కేటగిరి, 2500ల మందికి మేనేజ్‌మెంట్ కేటగిరిలో ప్రవేశం కలదు. ప్రభుత్వ/ ప్రైవేటు కళాశాలల్లో మొత్తంగా 500 కన్వీనర్ కేటగిరి సీట్లు, 2500 మేనేజ్‌మెంట్ సీట్లు ఖాళీగా ఉన్నాయి. ఇండియన్ నర్సింగ్ నిబంధనల ప్రకారం కన్వీనర్ మేనేజ్‌మెంట్ కేటగిరి రెండింటికి ఒకే రకమైన విధానంతో విద్యార్థులకు ఎంసెట్ అర్హతతో జీవో పర్సెంటైల్‌తో చేర్చుకోవడానికి అర్హత కల్పిస్తూ సర్క్యులర్ జారీ చేసింది. అయితే కాళోజీ నారాయణ హెల్త్ విశ్వ విద్యాలయం వరంగల్ మాత్రం కన్వీనర్ కేటగిరికి ఎంసెట్ క్వాలిఫైడ్ జీరో పర్సెంట్ అర్హత కల్పిస్తూ మేనేజ్‌మెంట్ కేటగిరికి నీట్ పరీక్షలో అర్హత సాధించాలని నిబంధనలను ప్రవేశ పెట్టింది. ఇండియన్ నర్సింగ్ కౌన్సిల్ నిబంధనలను కేఎన్‌ఆర్ యూనివర్సిటీని పాటించడం లేదని, కావున మేనేజ్‌మెంట్ కేటగిరిలో 2వేల సీట్లు ఖాళీగా ఉన్నాయని ఆవేదన చెందుతున్నారు.

తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌ఘడ్, పంజాబ్, కర్ణాటక, మహారాష్ట్ర రాష్ట్రాలు అడ్మిషన్ (ప్రవేశ) ప్రమాణాలు సడలించి నర్సింగ్ విద్యార్థులకు ప్రవేశం కల్పించారు. కేఎన్‌ఆర్ హెల్త్ యూనివర్సిటీ గత 10 సంత్సరాలుగా ఇంటర్మీడియట్ పరీక్షల ర్యాంకు ఆధారంగా విద్యార్థులకు బీఎస్సీ నర్సింగ్ చదవడానికి అర్హత కల్పించారు. కావున ఎంసెట్ అర్హత పొందిన విద్యార్థులకు జీరో పర్సెంటైల్ ఆధారంగా మేనేజ్‌మెంట్, కన్వీనర్ కేటగిరిలకు అర్హత కల్పించాలని, భర్తీ కాని సీట్లను ఇంటర్మీడియట్ మార్కుల ఆధారంగా ప్రవేశానికి అర్హత కల్పించాలని తెలంగాణ ప్రభుత్వాన్ని, కేఎన్‌ఆర్ యూనివర్సిటీ అధికారులను విద్యార్థులు కోరుతున్నారు. దీని వలన 3వేల మంది విద్యార్థులకు తగిన న్యాయం జరుగుతుందని, ఈ విద్యా సంవత్సరం నష్టపోకుండా కాపాడాలని నర్సింగ్ విద్యార్థులు, తల్లిదండ్రులు అభ్యర్థిస్తున్నారు.

## ప్రతీ ఒక్కరి జీవితంలో కొత్త సంవత్సరం సరికొత్తగా ఉండాలి

**- నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన మంత్రులు**

కొత్తగూడెం, డిసెంబర్ 31 – ప్రభాతవార్త:

ప్రతీ ఒక్కరి జీవితంలో కొత్త సంవత్సరం సరికొత్తగా ఉండాలని, ప్రజలు సుఖసంతోషాలతో జీవన ప్రయాణంఆనందంగా సాగాలని, గమ్యాలను చేరుకొని మరిన్ని విజయాలు సాధించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, విద్యుత్ శాఖల మంత్రి భట్టి విక్రమార్క, వ్యవసాయ, మార్కెటింగ్, సహకార శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ప్రతీ ఒక్కరి జీవితంలో ఈ నూతన సంవత్సరం సరికొత్తగా ఉండాలని, ఈ ఏడాది ప్రజలకు అన్ని విధాలుగా మంచి జరగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు చెప్పారు. ఎన్నో ఆశలను, ఆశయాలను మోసుకొసునతన్న కుటుంబ సభ్యులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## నేడు గ్రీవెన్స్‌డే రద్దు

కొత్తగూడెం, డిసెంబర్ 31 – ప్రభాతవార్త:

సోమవారం నూతన సంవత్సరం సందర్భంగా ప్రభుత్వ సెలవు అయినందున ప్రజావాణి కార్యక్రమం రద్దు చేసినట్లు కలెక్టర్ ప్రియాంక ఆల ఒక ప్రకటనలో తెలిపారు. సెలవు కాబట్టి అధికారులు అందుబాటులో ఉండని కారణంగా ప్రజలు ఈ విషయాన్ని గమనించి కలెక్టరేట్‌కు రావొద్దని ఆమె తెలిపారు.

## ఏజెన్సీ ప్రజలకు, అధికారులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

**-ఐటిడిఏ పీవో ప్రతీక్‌జైన్**

భద్రాచలం, ప్రభాతవార్త :



భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్‌జైన్ ఉమ్మడి ఖమ్మం జిల్లా ఏజెన్సీ ఏరియాలో పనిచేయుచున్న ఉద్యోగులకు, ఆది వాసీలకు, గిరిజన కుటుంబాలకు, గిరిజన విద్యార్థిని, విద్యార్థులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ నూతన సంవత్సరం గిరిజనులందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఆనందంగా జీవించాలని, ఏజెన్సీ ఏరియాలో పనిచేస్తున్న ఉద్యోగులు, గిరిజనులకు అభివృద్ధి ఫలాలు అందించడంలో ఎక్కడా రాజీ పడకుండా అన్ని శాఖల అధికారులు, గిరిజన అభివృద్ధి సంక్షేమ పథకాలు అందించేందుకు అహర్నిశలు పనిచేశారని అన్నారు. ఆదివారం తన క్యాంపు కార్యాలయం నుండి ఆయన మాట్లాడుతూ .. 2023 సంవత్సరానికి వీడ్కోలు పలికి, 2024 సంవత్సరానికి అడుగు పెడుతున్న సందర్భంగా గత సంవత్సరం గిరిజనులకు అందించే అభివృద్ధి ఫలాలను బేరీజు వేసుకుని, లోటుపాట్లను సరిదిద్దుకొని 2024వ సంవత్సరంలో అడుగు పెడుతున్న సందర్భంగా కొత్త ఒరవడితో అన్ని శాఖలలోని యూనిట్ అధికారులను సమన్వయం చేసుకుని, గిరిజనుల అభివృద్ధి ధ్యేయంగా విద్యా, వైద్యం, వ్యవసాయం, ఇంజనీరింగ్, కరెంటు, ఉద్యానవనం, ట్రైకార్, పీఎంఆర్సీ భవిత, జీసీసీ, అన్ని శాఖల అభివృద్ధి ఫలాలు గిరిజనులకు అందేవిధంగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ప్రతి యూనిట్ అధికారులు తమకు సంబంధించిన లక్ష్యాలకు అనుగుణంగా పనిచేసి మంచి పేరు తెచ్చుకోవాలని కోరుతూ మరోసారి అన్ని శాఖల అధికారులకు, ఐటిడిఏ కార్యాలయం సిబ్బందికి, ఏజెన్సీలోని ఆశ్రమ పాఠశాలలో, గురుకుల కళాశాల, పాఠశాలల్లో, వసతి గృహాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు వసతి గృహ సంక్షేమ అధికారులకు పాఠశాలల్లో చదువుతున్న గిరిజన విద్యార్థిని, విద్యార్థులకు అన్ని తెగల ఆదివాసీ సంఘాల గిరిజన నాయకులకు, గిరిజన ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## రామాలయం ఆధ్వర్యంలో నిర్వహించే నిత్యాన్నదాన పథకానికి విరాళం

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించే నిత్యాన్నదాన పథకానికి చీరాలకు చెందిన సూర్యకుమారి రూ.1,01,116ల విరాళం సమర్పించారు. ఆదివారం శ్రీస్వామి వారి దర్శనార్థమై విచ్చేసిన ఈమె దర్శనం అనంతరం అన్నదాన సత్రంకు చేరుకుని సత్రం ఇంచార్జ్ రాకేష్‌కు ఈ విరాళాన్ని అందజేశారు. అనంతరం భక్తులకు స్వయంగా అన్నప్రసాదాన్ని వడ్డించారు.